వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 18, జులై, 2023 16 పేజీలు

## రైతును రాజుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# ఉత్తుత్తి కేసులేనా

మరుగున పడుతున్న కేసులు
పేరుకే ఎఫ్ఐఆర్‌లు.. అరెస్టులు చేసేదెప్పుడు
కేసు నమోదైన ఠాణాల్లోనే నిందితుల పైరవీలు
నీరుకారుతున్న పోలీస్ కమిషనర్ సంకల్పం




2 లో..

వరంగల్ క్రైం జూలై17 ప్రభాతవార్త: వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేరస్థుల ఏరివేతలో అంతారాయం కనపడుతుంది. భూ మాఫియాలో, చిట్ ఫండ్ నిర్వాహణలో, ఇతరత్రా నేరాల్లో కేసులపాలైన వారిని కొందరు పోలీస్‌లు సకాలంలో అరెస్ట్ చేయక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హడావుడిగా నమోదు చేసిన కేసుల్లో కొందరు ముద్దాయిల అరెస్ట్‌లో జాప్యం జరగడంతో నగర ప్రజల్లో పోలీస్ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఎస్.ఆర్.ప్రైమ్ కాలేజ్‌లో
# ఫుడ్ పాయిజన్



వరంగల్ క్రైం, జూలై17 ప్రభాతవార్త: వరంగల్ బట్టుపల్లిలోని ఎస్.ఆర్ ప్రైమ్ కాలేజ్ లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. సంబంధిత కళాశాల నిర్వాహకులు ఆదివారం విద్యార్థులకు చికెన్‌తో భోజనం పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సాయంత్రం సుమారు 43 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వారిలో 23 మందిని కళాశాల నిర్వాహకులు కాజీపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్సచేయిస్తున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పేరెంట్స్ ఆసుపత్రికి వెళ్ళగా ఆసుపత్రి నిర్వాహకులు వారిని లోపలికి అనుమతించక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2 లో..



# కల్తీకాటు

2 లో..

పెరుగుతున్న మరణాల రేటు
అడ్డగోలు దందాకు అడ్డూ అదుపు లేదు
బెల్ట్ దందాను అరికట్టేదెవరూ ..
కల్తీ సారాతో ఛిద్రమౌతున్న పేదల బతుకులు
ప్రాణాలు పోతున్నా పైసల మత్తులోనే అధికారులు
అవినీతి అధికారుల తీరుతో రాజ్యమేలుతున్న అక్రమార్కులు

కన్నాయిగూడెం, ప్రభాతవార్త : ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం ఆబ్కారీ శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నల్ల బెల్లం, నాటు సారా అమ్మకాలు తయారు కేంద్రాలను ఉక్కుపాదంతో అణచివేసింది. దీంతో కొన్ని సంవత్సరాలుగా కల్తీనాటు సారా ఊసే వినిపించకుండా పోయింది. కానీ గత కొద్ది కాలంగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కల్తీనాటు సారా ప్రతి బెల్ట్ షాపులో కిరాణం షాపులో విచ్చలవిడిగా అమ్ముతున్నారు.

## కెనన్ నగర్ అభివృద్ధి కమిటీ పేరుతో అక్రమాలు

9 లో..

మామునూర్ జూలై17 ప్రభాతవార్త: ఎండనక, వానక 20 సంవత్సరాలు కాలిన కడుపుతో పస్తులుండి, కారు చీకట్లో ఇదే జీవితం, ఇక్కడే నీడగా సాగిన పోరాటానికి కమ్యూనిస్టుల సహకారంతో ఆశయాలు, ఆశలు చిగురించేలా ఆనవాళ్లు ఏర్పాటు చేసుకొని జీవిత హక్కుల కోసం, హక్కు పత్రం కోసం నమోదు ప్రక్రియ సాగుతున్న తరుణంలో అభివృద్ధి పేరుతో అధికార పార్టీ లీడర్లు అక్రమాలకు తెరలేపడంతో గుడుసే వాసులు గందరగోళంలో పడ్డారు.



అక్రమాల తెర వెనుక అధికార పార్టీ లీడర్లు.. గందరగోళంలో కాలనీ గుడుసేవాసులు

## దర్గాగా ఊర చెరువు కబ్జా..



16లో..

### నిద్రావస్థలో అధికారులు

మల్హర్‌రావు, జూలై 17, ప్రభాతవార్త: మండలంలోని చెరువులు కబ్జాకోరల్లో చిక్కుకొని కనుమరుగవుతున్నాయి. కబ్జాదారులు చెరువులను చెరబట్టుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిద్రావస్థ వీడడం లేదు. ఓవైపు ప్రభుత్వం చెరువులను అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి మిషన్ కాకతీయలాంటి పథకాలు అమలు చేస్తోంటే మండలంలోని రుద్రారం ఊరచెరువు మాత్రం కబ్జాకోరల్లో చిక్కుకుని కనుమరుగు కానుంది.

## రేషన్ షాపులను తనిఖీ చేసిన
# సెంట్రల్ విజిలెన్స్ కమిటీ



16లో..

నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త నర్సంపేట మండలంలోని రేషన్ షాపులను, స్టాకు పాయింట్లను సెంట్రల్ విజిలెన్స్ కమిటీ సభ్యులు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిత్యవసర వస్తువుల సరఫరాపై గురించి, ఇంకా కావాల్సినటువంటి వస్తువుల గురించి పూర్తిగా కబ్జాదారులను అడిగి తెలుసుకున్నారు.

# ఉత్తుత్తి కేసులేనా

(మొదటి పేజీ తరువాయి..)

కేసులు నమోదైన స్టేషన్లోనే నిందితులు పైరవీలు చేయడంతో పోలీసులపై బాధితులు పలు ఆరోపనలు చేస్తున్నారు.

**పేరుకే కేసులా..**

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు స్టేషన్లో నిందితులపై నమోదు చేసిన కేసులు నామమాత్రంగానే ఉన్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హడావుడి ఎఫ్ఐఆర్లు చేసి కొందరు పోలీస్ ఇన్స్పెక్టర్లు చేతులు దులిపేసు కుంటున్నారని ఆరోపనలు ఉన్నాయి. నగర పోలీస్ కమీషనర్ చార్జీ తీసుకున్న అనతి కాలంలో నగరంలోని రౌడీషీటర్లు, భూకబ్జాదారులు, ఇతర నేరస్తుల్లో వణుకు పుట్టిందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు. ఇదే అదునుగా కమీషనరేట్ పరిధిలోని కొందరు ఇన్స్పెక్టర్లు నిందితులపై కేసులు నమోదు చేసి చేతివాటానికి అలవాటు పడుతున్నారని, మరికొందరు పోలీసులు బాధితులపై కేసులు నమోదు చేసి వసూల్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతుందని ఆరోపిస్తున్నారు.

**అధికార వత్తిల్లు:**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ధోమలపై భూమాఫియా, ఇతర ధోమలపై కేసులైతే చేసి పోలీసులు కొంతమేరకు విజయం సాధించినా అరెస్టె చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇతరత్ర వొత్తిళ్లకు అరెస్ట్ చేయలేక కేసులను పెండింగ్లో ఉంచనూ లేక కొందరు ఇన్స్పెక్టర్లు సతమతం అవుతున్నారు. ఎమ్మెల్యేలకు అధికారులకు ఎదురు చెప్పలేక బాధితులకు న్యాయం చేయలేక మనోవేదనకు గురౌతున్న పోలీసులు ఉన్నారు. ఎమ్మెల్యే లెటర్తో విధుల్లో చేరిన పోలీసులు ఇంతకన్నా ఇంకా ఏం చేస్తారని కొందరు బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. సామాన్యులకు సమన్యాయం జరగాలంటే పోలీస్ కమీషనర్ సంకల్పం నెరవేరాలంటే ఇన్స్పెక్టర్ పోస్టింగ్ పోలీస్ ఉన్నతాధికారి ఆదేశాలతో నడిస్తే అప్పుడే ప్రతి ఠాణాలో బాధితులకు సామాన్యులకు ప్రతి ఒక్క పోలీస్ కంకణబద్ధులై ఉంటారని నగర ప్రజలు మేధావులు ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కల్తీకాటు

(మొదటి పేజీ తరువాయి..)

మండలంలో కల్తీ నాటు సారా చౌకగా దొరకడంతో పేద ప్రజలు కల్తీ నాటు సారాను సేవించడం వలన మండలంలో పలు గ్రామాల్లో నాటుసారా మరణాల రేటు క్రమక్రమంగా పెరుగుతుంది. ఈ కల్తీ నాటు సారాలో యూరియా, అమ్మోనియా, శానిటైజర్, స్పిరిట్, కొరిసా చెక్క, నాగస్వరం బిల్లలు లాంటి విష పదార్దాలు కలపడంతో పూర్తిగా విషయమయమూ నాటుసారాను మండలంలో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. దీంతో ఇప్పటికే మండలంలో పలు గ్రామాల్లో పేద ప్రజలు నాటుసారా సేవించి మరనించడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. నాటు సారా సేవించి కొందరు ఆసుపత్రి పాలైతే సారా అమ్మకాలు తారస్థాయికి చేరుకుంటే ఆబ్కారీ శాఖ వారు మాత్రం తూతూ మంత్రంగా దాడులు చేస్తూ .. నాటు సారా చుక్కను కూడా పట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పోలీసు శాఖ దాడులు చేసి కేసులు పెడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. కన్నాయిగూడెం మండలంలో నాటుసారా వ్యాపారస్తులు పక్క మండలాలైన మహాముత్తారం, పలిమెల, మండలాల గ్రామాలైన ప్రగడపల్లి, బోర్లగూడెం సర్వాయిపేట, పలు గ్రామాల నుండి రాత్రి వేళల్లో నాటు సారాను ద్విచక్రవాహనాల ద్వారా ఆటో, కారు, టాటా మ్యాజిక్ లాంటి వాహనాల ద్వారా రాత్రి వేళలో తీసుకువచ్చి మండలంలోని అన్ని గ్రామాల్లో సరఫరా చేస్తూ అమ్మకాలు చేపడుతున్నారు. దీంతో మండలంలో విచ్చలవిడిగా నాటు సారా అమ్మకాలు జోరందుకున్నాయి. అదేవిధంగా ఈ నాటుసారా సరఫరాదారులకు మండలంలో ఓ రాజకీయ నాయకుడు పెద్ద మనిషిగా చెలాయిస్తూ వారికి సహకరిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రమాదకరమైన కల్తీ నాటు సారాను పోలీసు, ఎక్సైజ్ అధికారులు రెడ్ హ్యాండ్గా పట్టుకుంటే ఓ రాజకీయ నాయకుడు అధికారులను కేసులు పెట్టకుండా అడ్డుకుని నాటుసారా అమ్మకాలను ప్రోత్సహిస్తున్నాడని మండలంలో ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలను కాపాడాల్సిన వారే ఇలా విషపూరితమైన కల్తీ నాటు సారా అమ్మకాలను ప్రోత్సహించడమేంటని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-బెల్ట్ షాపుల్లో అధిక రేట్లకు మద్యంఅమ్మకాలే కల్తీ నాటు సారా విస్తరించడానికి కారణమా ..?**

మండలంలో వైన్స్ షాపు యాజమాన్యం సమయపాలన పాటించకుండా మద్యం మొత్తం బెల్టషాపుల్లోకి అధిక ధరలకు తరలిస్తున్నారు. దీంతో బెల్టషాపు నిర్వాహకులు అధిక రేట్లకు మద్యం విక్రయించడం వలన పేద ప్రజలు కొనుక్కో లేని స్థితిలో చౌకగా దొరికే కల్తీ నాటుసారావైపు మొగ్గు చూపుతున్నారని దీన్ని ఆసరాగ తీసుకున్న కల్తీనాటు సారా వ్యాపారస్తులు మండల వ్యాప్తంగా నాటుసారాను విస్తరిస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కల్తీనాటు సారా అమ్మకాలపై ఉక్కుపాదం మోపి కల్తీ నాటుసారాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని మండల ప్రజానీకం వేడుకుంటున్నారు. అలాగే బెల్ట్ షాపులను నియంత్రించి మద్యం అమ్మకాలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మాలని ప్రజలు కోరుతున్నారు.





# ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబాంధవులు

**-కేసీఆర్ సుపరిపాలనలో రైతులకు నష్టం జరగదు**

**-ఎంపీ రవిచంద్ర**

**-ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం ఇచ్చిన రైతులు**



**ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, రైతుబాంధవుల అని, వారి సుపరిపాలనలో రైతులకు ఎటువంటి కష్టం రాదని, ఎలాంటి నష్టం జరుగదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. పావడ్ పల్లి, జాన్ పహాడ్, మిర్యాలగూడ ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందిగా కోరుతూ ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాలకు చెందిన రైతులు సోమవారం ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ రైతుల పక్షపాతి అని, వారి జనరంజక పాలనలో ఎవరికి కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నష్టం జరుగదని విస్పష్టంగా చెప్పారు. ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వల్ల బడుగు, బలహీన వర్గాలకు చెందిన సన్న, చిన్న కారు రైతులకే ఎక్కువగా నష్టం వాటిల్లనున్నందున, దీన్ని మార్చాల్సిన ఆవశ్యకత గురించి మంత్రి పువ్వాడ అజయ్కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథి రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్, రైతు ప్రతినిధులు సాధిక్ అలీ, వల్లూరి పట్టాభి, గుర్రం అచ్చయ్య, పుచ్చకాయల సుధాకర్, ఎడ్లపల్లి వెంకట్రామయ్య, కట్టెకోల నాగేశ్వరరావులతోపాటు 80 మంది రైతులు ఎంపీ వద్దిరాజును కలిశారు.

# ఎస్.ఆర్.ప్రైమ్ కాలేజ్లో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి..)

తమ పిల్లల ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులు ఆందోళన చెందగా ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు కళాశాల యాజమాన్యం, వైద్యులు చెప్పక పోయేసరికి ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సమాచారం బయటకు రాకుండా యాజమాన్యం సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోయేసరికి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# మంత్రి ఎర్రబెల్లిని కలిసిన నేతలు



**ఐనవోలు,ప్రభాతవార్త**

అమెరికా పర్యటనను పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయితీరాజ్శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావును వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావులతో కలిసి మల్లన్న ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్ హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్హౌజ్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీలపై మంత్రితో ఎమ్మెల్యే అరూరి రమేష్,డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావులు చర్చించినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్రావు, డైరెక్టర్లు బొల్లెపల్లి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి లక్ష్మణ్, ఆబర్ల సాయిలు, గొక రాజు, రాజాబాబు, చేవ్వ రాజు ఉన్నారు.

# ఎస్బీఐటీ అధ్యాపకుడికి డాక్టరేట్

**ఖమ్మం విద్యా విభాగం, జూలై 05, ప్రభాతవార్త :**

స్థానిక ఎస్బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్, అధ్యాపకులు జూలూరు రవీంద్రబాబుకు రాయలసీమ యూనివర్సిటీ, కర్నూల్, ఆంధ్రప్రదేశ్, ఎంబీఏ విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆయన ఇంపాక్ట్ సెలన్స్ ప్రమోషన్స్ ఆన్ కస్టమర్ సెలక్షన్ ఆఫ్ ఎఫ్ఎంసీజీ గూడ్స్ ఖమ్మం జిల్లా అనే అంశంపై చేసిన పరిశోధకనకు డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ పొందిన రవీంద్రబాబును కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరసాండెంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్ డా॥ ఎవివి శివప్రసాద్, జి ప్రవీణ్కుమార్, డా॥ జి సుభాష్చందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప రాధయాత్రకు టీఎస్టీటీఎఫ్ మండల శాఖ మద్దతు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

సీపీఎస్ విధానం వలన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతగానో నష్టపోతున్నారని, సుమారు 30 సంవత్సరాలు విధులు నిర్వహించే ఉద్యోగి, తన పదవి విరమణ అనంతరం భద్రత లేని పెన్షనర్గా మిగిలిపోవడం ఎంతో విషాదకరమని, అందుకే సీపీఎస్ను రద్దు చేసి ఓపీఎస్ను పునరుద్ధరించాలని టీఎస్టీటీఎఫ్ బూర్గంపహాడ్ మండల శాఖ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈనెల 16 నుంచి టీఎస్సీపీఎస్ఈ తలపెట్టిన సంకల్ప రాధయాత్రకు టీఎస్టీటీఎఫ్ బూర్గంపహాడ్ మండల శాఖ తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని, ఈనెల 19న భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు అజ్మీరా బాలాజీ, మండల ప్రధాన కార్యదర్శి సునావత్ మంగీలాల్, మండల శాఖ కోరారు.

# కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

**చర్ల ప్రభాతవార్త:**

గత పన్నెండు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరవధిక దీక్షకు బీఎస్పీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ తమ పార్టీ సభ్యులతో కలిసి చర్లలో సోమవారం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్టీపర్పస్ విధానంతో కార్మికులను తక్కువ జీతానికే పరిమితం చేసి బానిసలుగా ప్రభుత్వం వినియోగించుకుంటోందని, కాంట్రాక్ట్ పద్ధతిన, ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకాలు జరిపి కార్మిక చట్టాలని ఉల్లంఘిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేని ఎడల ఉద్యమం ఉధృతమయ్యేందుకు సహకరిస్తామని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రానున్న బహుజన రాజ్యంలో కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు, తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను

# తనిఖీచేసిన నిర్మల్ నూతన డీఎస్పీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని నిర్మల్ నూతన డీఎస్పీ ఎ.గంగారెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భగా సోమవారం రోజు దిలావర్‌పూర్ మండల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్‌లో ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, 100 డయల్‌కు త్వరితగతిన స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. వాహనాలు తనిఖీ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డీఎస్పీ




వెంట గ్రామీణ సీఐ, స్టేషన్ ఎస్సై పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు



## నీటి టబ్బులో పడి బాలుడు మృతి

**రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :**



నీటి టబ్బులోపడి ప్రమాదవశాత్తు చిన్నారి బాలుడు మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన ఎక్కలదేవి లక్ష్మణ్ గీత దంపతులకు ఇద్దరు కుమారులు కాగా, అందులో చిన్నవాడు హేమంత్ (11నెలలు) సోమవారం తల్లి గీత బాలుడికి స్నానం చేయించే క్రమంలో ఇంటివద్ద ఆరుబయట నీటి టబ్బు దగ్గర బాలుడిని వదిలి ఇంట్లోకి వెళ్లి టవల్ తీసుకొచ్చే క్రమంలోనే ప్రమాదవశాత్తు బాలుడు నీటి టబ్బులో పడి మృతిచెందాడు. ఇంట్లోనుంచి తిరిగి వచ్చిన బాలుడి తల్లి సంఘటన చూసి ఆమె రోధనలు మిన్నంటాయి. బాలుడి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

## ప్రమాదవశాత్తు సదర్మాట్ ఆయకట్టులో పడి యువకుడి మృతి



**ఖానాపూర్, ప్రభాతవార్త :**
ఖానాపూర్ మండలం మేడంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సదర్మాట్ ఆయకట్టు వద్ద ఉన్న నీటిలోపడి యువకుడు మృతిచెందాడు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ రియన్ 17 సంవత్సరాల యువకుడు మిత్రులతో కలిసి విహారయాత్రకు సదర్మాట్‌కు వచ్చి నీటిలో స్నానం చేయడానికి దిగాడు. నీరు ఉద్రితి ఎక్కువగా ఉండడంతో నీటిలోపడి గల్లంతు అయ్యాడు. ఈ విషయం యువకుడి బంధువులకు తెలియజేయడంతో వారు ఖానాపూర్ పోలీసులకు సమాచారాన్ని తెలియజేశారు. పోలీసులు రెస్క్యూటీమ్ సహాయంతో గల్లంతైన యువకున్ని గాలించి వెలికితీశారు. రాయన్ అప్పటికే మృతిచెందాడు. ఈ గాలింపు చర్యలో పోలీసులు, రెస్క్యూటీమ్, గ్రామపంచాయతీ జాలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**
ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని యువ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు ప్రణయ్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు డిగ్రీ కళాశాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో విధ్యార్థులు బురదమడుగుల నుంచి కళాశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. అదే విధంగా తాగునీటి సౌకర్యం లేదని, కళాశాలకు క్రీడా మైదానం ఉన్నప్పటికి చదును చేయకకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా ఖాళీగా ఉన్న పోస్టులు బర్తిచేసి విద్యార్థులు సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే తీసుకొచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్థానికులు నాగరాజు, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.



## టోంకిని ఆంజనేయస్వామిని దర్శించుకున్న సిద్దిపేట అడిషనల్ కలెక్టర్



**సిర్పూర్ (టి),ప్రభాతవార్త :**
సిర్పూర్ (టి) మండలంలోని టోంకిని ఆంజనేయ స్వామి మొక్కలు చెల్లించుకున్న సిద్ధిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున కుటుంబ సమేంతంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఆసిఫాఆద్ రిటర్నుఇంగ్ అధికారిగా విధులు నిర్వహణలో టోంకిని ఆంజనేయస్వామిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. బదిలీపై సిద్దిపేట్ జిల్లాకి అడిషనల్ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లడం జరిగిందని అన్నారు. ఆలయ కమిటి వారు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కౌటాల తహసీల్దార్ సాయన్న, ఆలయ కమిటి మారుతి, సాగర్, చంద్రశేఖర్, మహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ దండెవిఠల్



**కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :**
పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన సంత్రాన్ని సోమవారం ఎమ్మెల్సీ దండే విఠల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య అన్నదాన సత్రం వల్ల పేద ప్రజలకు ఒక పూట కడుపునిండా భోజనం పెట్టే ఆలోచనతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వమించే అన్నదాన కార్యక్రమం ఎంతో మహోత్తరమైందని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంకు వచ్చిన వారికి పలువురికి భోజనం వడ్డించారు.

## ఉచిత కరెంట్‌పై కాంగ్రెస్ వైఖరిని ఖండించండి



**కేసముద్రం, జూలై 17, ప్రభాతవార్త**
రాష్ట్రంలో రైతులకు అమలు చేస్తున్న ఉచిత కరెంట్‌పై కాంగ్రెస్ వారు వ్యవహరిస్తున్న అనుచిత వైఖరిని ఖండించాలని, వారికి తగిన గుణపాఠం చెప్పాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రైతులను కోరారు. మండలంలోని ఉప్పరపల్లి రైతువేదికలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, దేశానికి అన్నం పెట్టే రైతన్న బాగుండాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని, గత పాలకులెవరూ రైతుల గురించి పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో రైతులు ప్రశాంతంగా ఉన్నారని, కాంగ్రెస్‌పార్టీ నాయకులు దీనిని చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రంగారావు, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, సత్యనారాయణరావు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నజీరహ్మద్, కమటం శ్రీనివాస్, వైస్ ఎంపిపి నవీన్‌రెడ్డి, రవీందర్, యాకుబ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరచారి, యాకరాజ్యం, బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బైఠాయించిన గ్రామపంచాయతీ కార్మికులు

**కడెం, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కడెం మండల పంచాయతీ కార్మికులు సోమవారం మధ్యాహ్నం కడెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. పంచాయతీ కారఇ్మకులకు కనీస వేతనం 19 వేలు చెల్లించడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు మహేష్, కార్మిక సంఘం కార్మికులు పాల్గొన్నారు.



# జీపి కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధకరం

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**
**-కాటారంలో పంచాయతీ కార్మికుల భిక్షాటన**
**-వేముల శ్రీశైలం గౌడ్ జ్ఞాపకార్థం అన్నదానం**

**కాటారం, జూలై 17, ప్రభాతవార్త**

గత 12రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దారుణమని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో సీనియర్ పాత్రికేయులు కీ.శే. వేముల శ్రీశైలం గౌడ్ జ్ఞాపకార్థం వారి సోదరుడు సీనియర్ పాత్రికేయులు వేముల రాజు ఆధ్వర్యంలో సుమారు 150మంది పంచాయతీ కార్మికులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కాటారం మండలకేంద్రంలోని వ్యాపార కూడలిలో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి ప్రభుత్వం తీరుపై తమ నిరసనను వ్యక్తం చేశారు. అదేవిధంగా కటారం సర్పంచ్ తోట రాధమ్మ లండన్ పర్యటనను ముగించుకొని తిరిగి సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్యను పంచాయతీ కార్మికులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇప్పటికైనా పంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి విధుల్లో చేరవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమాలల్లో వారితో పాటు వీరాపూర్ సర్పంచ్ వేమునూరి రమేష్ రెడ్డి, అన్నదాన నిర్వాహకుడు వేముల రాజు, పంచాయతీ కార్మికుల జిల్లా ముఖ్య సలహదారులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్య, జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి చిట్యాల శశికుమార్, సిఐటియు మండల అధ్యక్షుడు



పప్పుల లక్ష్మీనారాయణ, కోశాధికారి ఆత్కూరి రవి, కారోబర్‌లు పెనుగొండ సతీష్, చిగురు రాజు, మహేష్, చౌదరి, మోసిన్, కార్మికులు లచ్చయ్య, రమేష్, మల్లయ్య, వెంకటి, అర్జున్, గౌరక్క, కమలక్క, రాజేశ్వరి, సమ్మక్క, బుజ్జక్క, మల్లక్క, ఎర్రక్కతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దండు రమేష్‌కు సేవా రత్న అవార్డు



**మల్హర్‌రావు, జూలై 17, ప్రభాతవార్త**

సామాజిక సేవలో దండు రమేష్‌కు సేవా రత్న అవార్డును హైకోర్టు విశ్రాంత జడ్జీ జస్టిస్ చంద్ర కుమార్ చేతుల మీదుగా ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య కళా నిలయంలో అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ..రమేష్ సేవలు ప్రశంసనీయమనీ పేర్కొన్నారు. సర్వేజన సుఖినోభవంతు ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవం సందర్భంగా విశిష్ట పురస్కారాలలో సామాజిక సేవ రంగంలో దండు రమేష్ చేస్తున్న సేవను గుర్తించి 'సేవారత్న' పురస్కారం-2023'తో ఘనంగా సత్కరించారు. వివిధ రంగాలలో నిష్ఠార్థులైన వారిని ఎంపిక చేసి విశిష్ట ప్రతిభా పురస్కారాలు అందించడం జరిగిందన్నారు. ఆందులో భాగంగా దండు రమేష్ వారి ప్రాంతంలోని రైతులకు 2008నుండి భూనిర్వాసితుల పక్షాన పోరాడుతూ, వారికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ తాడిచర్ల-కాపురం టియస్ జెన్‌కో భూనిర్వాసితుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి పోరాడుతున్నారని అదేకాకుండా ఒక జాతీయ పార్టీ పక్షాన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు దళిత విభాగానికి జిల్లా ఛైర్మన్‌గా దళితులకు చేస్తున్న సేవ అభినందనీయం అని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షుడు మాందాడి కృష్ణారెడ్డి, ప్రముఖ సంఖ్యా శాస్త్రనిపుణులు దేవాజ్ఞ శర్మ, కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు ఎస్‌పి భారతి, కేంద్ర సెన్సార్ బోర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.కృష్ణ ఆదిశేషు, 'సర్వేజన సుఖీనోభవంతు' స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్యనారాయణ, సూర్యతేజ సుబ్రాన్స్, పలువురు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## వోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**ప్రభాతవార్త- హన్మకొండ:**



విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో పదవతరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. సోమవారం హనుమకొండ అలంకార్ జంక్షన్ టిఎన్జీవోస్ కార్యాలయంలో వోపా ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, విశ్వబ్రాహ్మణ వైద్యులకు సన్మానాలు, కేయూ, విశ్రాంత ఆచార్యులు, కొక్కొండ విజయబాబుకు సత్కార కార్యక్రమం వోపా అధ్యక్షులు క్షరామోజు నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు ప్రోత్సహించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అదిగోమించి సమాజంలో తమకుంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వోపా రాష్ట్ర కన్వీనర్ కట్టా విష్ణువర్ధన్, పరకాలలోని ఎస్సీ విద్యాసంస్థల చైర్మన్ డా.సిరికొండ శ్రీనివాసచారి,వోపా గౌరవ అధ్యక్షులు సంగోజు మోహన్, అసోసియేట్ అధ్యక్షులు డా.పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం బిక్షపతి, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, డా.పొసల రమేష్, వంగల మోహన్‌రావు, భరత్‌కుమార్, ఆచార్య కొక్కొండ విజయబాబు, జర్నలిస్టులు సంగోజు రవి సలేంద్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజాన్ని ప్రతిబింబించే కవితా సంపుటి !

**-చుక్కల పందిరి ఆవిష్కరణ**

**పరకాల, జులై 17, ప్రభాతవార్త**

నేటి సమాజాన్ని ప్రతిబింబించే చుక్కల పందిరి కవితా సంపుటిని డాక్టర్ టి.శ్రీరంగస్వామి ఆవిష్కరించారు.సోమవారం స్థానిక ఎస్వీ కళాశాలలో డాక్టర్ పల్లెరు వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు సాహితి ప్రియులు పాల్గొని మాట్లాడారు.కవితా సంపుటి రచయిత వజ్జీరు ప్రదీప్ రాసిన సంపుటిలో అద్భుతమైన కొత్త కొత్త ప్రయోగాలతో రచించారని కొనియాడారు.ఆవిష్కరణ కార్యక్రమంలో బండారు రాజ్ కుమార్, రేపాల నర్సింహరాములు, సిలివేరు అశోక్, క్రాంతి, రేనిక్ తదితరులు పాల్గొన్నారని సాహితి మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి అడప రాజు తెలిపారు.



# కాటారం వార్త

## 12వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె



**చిట్యాల, జూలై 17, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరింది. గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి తమను ఆదుకోవాలని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేదరి రాజేందర్, జిల్లెల కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలకేంద్రంలోని పురవీధుల గుండా భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సదానందం, రాజయ్య, గోల్కొండ మొగిలి, కరుణాకర్, నరేష్, సమ్మక్క, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మిట్టపల్లి మిత్రమండలి నాయకుల ఆర్థిక సహాయం



**చిట్యాల, జూలై 17, ప్రభాతవార్త**

మండలకేంద్రానికి చెందిన పంబాల సంపత్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని వర్ధమాన సీనీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మిత్ర మండలి సభ్యులు పరమార్శించి ఓదార్చారు. అనంతరం బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థాపకుడు పుల్ల సతీష్ కుమార్, సభ్యులు జన్నె యుగేంధర్, గురుకుంట్ల కిరణ్, గుర్రం అశోక్, రాజ్ కుమార్, పుల్ల చందు, సంజయ్, భిక్షపతి, మొలుగూరి రాకేష్, పుల్ల శైలేందర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మేర సంఘం నాయకులు

**పరకాల, జులై 17, ప్రభాతవార్త**



పరకాల మండల మేర సంఘం నూతన కమిటీ సభ్యులు సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మేర కులస్తులు సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే స్పందించి మేర సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సంఘ నరేష్, కోశాధికారి కీర్తి వెంకటేష్, ఉపాధ్యక్షులు గూడూరు రాజు, పరకాల పట్టణ అధ్యక్షులు రాయబారపు దామోదర్, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి గోపి, ఉపాధ్యక్షులు సంఘ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితంగానే వంట కార్మికుల వేతనాల పెంపు

**- సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

ప్రభాతవార్త- హన్మకొండ:
ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలు పెంచారని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మధ్యాహ్న భోజనం వంట కార్మికుల సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి అధ్యక్షతన సోమవారం హనుమకొండ బాల సముద్రంలో జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతితో పాటు ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్, సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ పోరాటాల ఫలితంగానే



వంట కార్మికుల వేతనాలు పెరిగాయని వేతనాలు ప్రభుత్వము జీవో నెంబర్ 8 ప్రకారం, ఫిబ్రవరి నుండి ఇవ్వాల్సి ఉందని కానీ ఈ నెల నుండి ఇస్తానని మంత్రి చెప్పారని తెలిపారు. అయినప్పటికీ వంట కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని ఇవే కాకుండా వీరికి కోడిగుడ్ల భారం పడుతున్నదని, వీరిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వంట పాత్రలు, గ్యాస్, కోడిగుడ్లు, ప్రభుత్వం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, వంట చేస్తున్న సందర్భంగా వేడి గంజి, నూనె గాని మీద పడి గాయాలపాలైన సందర్భాలు చాలా ఉన్నాయని అలాంటి వారికి వైద్యం ప్రభుత్వమే అందించాలని, అదేవిధంగా నెల నెల ఐదో తేది లోపల బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని బిల్లులు గౌరవ వేతనాలు చెల్లించని చెడల తిరిగి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ కొస్కుల ఇందిరా, వైనాల విజయ, మామిడి రాధమ్మ, జనగాని లక్ష్మి, దామెర కవిత, త్యాగ విజయ, ఉల్లాల లక్ష్మి, తడక సంతోష్, సదిరం శాంత, కోమలీల, సరోజన, వివిధ మండలాల కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



**-ఇండ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే**

పరకాల, జులై 17, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. పరకాల పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, దేవునూరి రమ్యకృష్ణ మేఘానాథ్, బిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వెయ్యి కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త- హన్మకొండ:
రూపాయలు వెయ్యి కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆగస్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం విజయవంతం చేయాలని టిఎడియూ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇమ్మడి రాజు అన్నారు. టీఏడీయూ ఆధ్వర్యంలో 23 సంవత్సరాల తెలంగాణ ప్రాంతంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను టీఏడీయూ రాష్ట్ర



వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది గుడిమళ్ల రవికుమాండ్ డిమాండ్ చేస్తూ అనేక సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నేటి ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్‌రావు వెయ్యి కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. అనేక మంది రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా మాట ఇచ్చారు కాని నేటి అది కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వెజిటేరియన్ టూకే రన్‌ను జయప్రదం చేద్దాం




ప్రభాతవార్త- హన్మకొండ:
రేపు అనగా బుధవారం ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు శాకాహారం అమృత హారం, మాంసాహారం విషాహారం అనే నినాదంతో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా శాకాహారిగా మారాలన్న సంకల్పంతో నేషనల్ వెజిటేరియన్ మువ్వెంట్ నిర్వాహణలో వివిధ స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో వరంగల్ పట్టణంలో మొట్టమొదటి వెజిటేరియన్ టూకే రన్‌ని నిర్వహించారు. ఆర్ట్స్ కాలేజ్ నుండి పబ్లిక్ గార్డెన్స్ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఉచితంగా టీషర్ట్స్, అల్పాహారాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్య, శ్రీనివాస్, కిషన్‌రావు, రవీందర్, బూర రామచందర్, పి.ఉపేందర్‌రెడ్డి, టి.శ్రీనివాస్, తడుక కుమారస్వామి, నిమ్మల శ్రీనివాస్, టీవీ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా



రాయపర్తి, జులై 17, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానయక్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావులు ప్రారంభించారు. ఈ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, మార్గం సారంగం, ప్రోగ్రాం ఇంచార్జిలు ఆశ్రఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.




## చిరుధాన్యాలపై అవగాహనా కార్యక్రమం

**- పాల్గొన్న బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**



ప్రభాతవార్త- హన్మకొండ:
2023 సంవత్సరంని కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల ఏడాదిగా ప్రకటించిన సందర్భంగా సోమవారం జిల్లా మహిళ మోర్చ, రికార్డు సేవ సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్‌రోడ్డులోని వేద ఫంక్షన్‌హాల్‌లో జరిగిన చిరుధాన్యాల మీద అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ హాజరై మాట్లాడారు. చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రికార్డు సేవా సంస్థ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత, సామాజిక వేత్త, నిమ్మల శ్రీనివాస్, మహిళ మోర్చ నాయకులు, తులసి, కవిత, సులోచన మంజుల తదితరులు పాల్గొన్నారు.


## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, జులై 17, ప్రభాతవార్త
వ్యవసాయ అధికారులు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో వ్యవసాయ పంట సాగులో ప్రస్తుత పరిస్థితులపై గ్రామాల వారీగా సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలున్నా వ్యవసాయ అధికారులు వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి క్లస్టర్‌లో రైతుల వివరాలు, సాగుచేస్తున్న పంటల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికల్లో రైతులకు అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో క్లస్టర్లో పర్యవేక్షించి రైతులు సాగుచేస్తున్న పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతుభీమా, రైతుబంధు, ఉచిత 24 గంటల కరెంట్ ఏవిధంగా అమలు చేస్తున్నదో వివరించాలని పేర్కొన్నారు. త్వరలోనే ఇటీవల కాలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెక్కులు అందజేస్తామని తెలిపారు. రైతుభీమా లేనటువంటి రైతులు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఏడిఏలు రవీందర్, సురేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన సర్పంచ్‌లు




రాయపర్తి, జులై 17, ప్రభాతవార్త
రాయపర్తి ఎస్ఐగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ దేశిని విజయ్ కుమార్‌ను రాయపర్తి మండల సర్పంచ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గారే నర్సయ్య, లేతాకుల సుమతి యాదవ్‌రెడ్డి, గాదె హేమలత రవీందర్‌రెడ్డి, కుక్కల భాస్కర్, గజవెల్లి అనంతప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటను అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం

-రేవూరి ప్రకాష్ రెడ్డి




నర్సంపేట, జూలై 17, ప్రభాతవార్త

రానున్న రోజులలో నర్సంపేట నియోజకవర్గ అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని అందుకుగాను నియోజకవర్గ ప్రజలు నాకు అండగా నిలవాలని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట రూరల్ మండలం జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నేను చేసిన అభివృద్ధిని నాతర్వాత వచ్చిన ఎమ్మెల్యేలు కొనసాగించడంలో విఫలమయ్యారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. వారికి సొంత లాభం ధనర్జన తప్పని నియోజకవర్గ ప్రజల బాగోగులు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులు అభివృద్ధి పట్టించుకోకుండా వారి వ్యక్తిగత అభివృద్ధి కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా వారు నా కన్నా ఎక్కువ అభివృద్ధి చేస్తే నేను ఒట్లే అడగనని ఈ సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. రాబోయే రోజులలో పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని పార్టీ విజయం కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, దళిత మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు మండల ఇన్చార్జ్ నల్లబెల్లి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కట్కూరి దామోదర్ రెడ్డి, ముత్తినేని వెంకటేశ్వర్లు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్, ఓబిసి మోర్చా నియోజకవర్గ కో ఆర్డినేటర్ మండల కార్తీక్, జిల్లా కార్యదర్శి పోతరాజు రాజు, మండల శక్తి కేంద్ర ఇన్చార్జ్‌లు గంగిడి మహేందర్ రెడ్డి, గోలి యుగేందర్, అజ్మీర వీరన్న, భూసాని సుదర్శన్, మిరియాల రాజకుమార్, నూనె కృష్ణ, తుత్తురు దేవేందర్, వెల్లండి మార్కండేయా తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అందించాలి



దుగ్గొండి, జూలై 17, ప్రభాతవార్త

రైతులకు పంట నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని, లక్ష రూపాయల రుణ మాఫీ చేయాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దుగ్గొండి మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఏఐసీసీ మెంబర్ దొంతి మాధవరెడ్డి పిలుపు మేరకు దుగ్గొండి మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతు వేదికలో సమావేశం పెట్టి రైతులను రెచ్చగొట్టడం కాదు. రైతులకు మీరు ఇస్తానన్న పదివేల నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇవ్వాలని, రైతు రుణమాఫీ చేయాలని, దొంగ హామీలతో రైతులకు మభ్యపెట్టకూడదని హెచ్చరించారు. వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి రైతులు తగిన బుద్ధిచెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్, సర్పంచ్‌లు, కార్యకర్తలు తదితులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే



నర్సంపేట, జూలై 17, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో దుర్గామాత ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ఎంపిపి మాజీ చింతల సాంబరెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, ఓబిసి జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతయ్య, ఓబిసి ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, కౌన్సిలర్లు పెండెం లక్ష్మి, ములకల వినోద సాంబయ్య, ఒర్సు అంజలి అశోక్, మహిళా బ్లాక్ పట్టణ ఉపాధ్యక్షులు జూలపల్లి రాజేశ్వరరావు, పద్మాబాయి, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఆదేపు రమాదేవి, లక్ష్మి, రజిత, పట్టణ యూత్ అధ్యక్షులు ములకల మనీష్, ముఖ్య నాయకులు గొర్రె నవీన్, ఎండి బాబా, మోటం రవి, బాణాల శ్రీనివాస్, కీసరి వెంకటేశ్వర్లు, వడ్డే కుమారస్వామి, గిరిగాని రమేష్, చిప్ప నాగ, రామగోని శ్రీనివాస్, గద్ద అఖిల్, వేశ సాయి పటేల్, సిహెచ్ శరత్, బన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



దుగ్గొండి, జూలై 17, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మంది అభాగ్యులకు సిఎం సహాయక నిధి అండగా నిలుస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు యార శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, గ్రామ సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, సాయిని రాజు, కోరె అశోక్, కరెట్లపల్లి మహేష్, యార రమణారెడ్డి, యార ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకై కార్మికుల రాస్తారోకో



చెన్నారావుపేట, జూలై 17, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న సమస్యలు న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్యకార్మికులు సోమవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు కార్మికులంతా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు, ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్లేకార్డులు చేబూని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బిదాసి అశోక్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వం వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనునిత్యం గ్రామంలో ఉంటూ పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామన్నారు. ఇలాంటి కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో సమ్మె మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంచె దూడయ్య, మండల ప్రధాన కార్యదర్శి గర్నెపెల్లి రాజు, పాషా, పుట్టికల ప్రభాకర్, ఉపేందర్, వినయ్, రమేష్, శ్రీను, పూల్‌సింగ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నర్సంపేట, జూలై 17, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 12 రోజులుగా కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు నర్సంపేట పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. వారికి సిఐటియు ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు, హన్మకొండ శ్రీధర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కందికొండ రాజు, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు జన్ను శ్రీనివాస్, సిఐటియు పట్టణ నాయకులు జగన్నాథం కార్తీక్, కొండి మల్లన్న, ఐటిపాముల వెంకన్న, పులిచేరు చందు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొయ్యాల మోహన్, పైస గణేష్ పాల్గొన్నారు.

# జనసేన నాయకుడి ట్వీట్‌కు స్పందించిన మహబూబాబాద్ ఎస్పీ

నర్సంపేట, జూలై 17, ప్రభాతవార్త

జనసేనా పార్టీ నర్సంపేట డివిజన్ పార్టీ మేర్గు శివకోటి ఓ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీకి ట్వీట్ ద్వారా సమాచారం పంపడంతో ఆయన స్పందించారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో అన్యాయాన్ని ప్రశ్నించినందుకు జనసేనా కార్యకర్త అనిల్‌కుమార్ దేశ్‌ముఖ్‌పై ఆగ్రామ సర్పంచ్ అతని అనుచరులు దాడి చేసి కొట్టడాన్ని శివకోటి తీవ్రంగా ఖండించారు. ఇందుకు శివకోటి దేశ్‌ముఖ్‌ను పరామర్శించి స్థానిక కురవి పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారు. అయినప్పటికి అనిల్‌ను గతంలో రెండు సార్లు బెదిరింపులకు పాల్పడ్డారని ఆయనకు ప్రాణభయం ఉన్నందున పోలీసులు స్పందించాలని మహబూబాబాద్ ఎస్పీకి ట్వీట్ పంపడంతో స్పందించిన ఎస్పీ అనిల్‌పై దాడి చేసిన వారిపై స్థానిక కురవి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని తెలిపారు. ఇందుకు శివకోటి యాదవ్ జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.

# తమ సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో చేసిన జిపి కార్మికులు




పర్వతగిరి, జూలై 17, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో జిపి కార్మికులు నిర్వహించారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో జిపి కార్మికులు ఎంపిడివో ఆఫీసు నుంచి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ సెంటర్లో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

# మూడు గంటలు కావాలా... మూడు పంటలు కావాలా...

**- ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ కుట్రలను రైతులు గమనించాలి**
**- కెసిఆర్‌తోనే రైతులకు భవిష్యత్**
**- రైతు బంధు సమితి అధ్యక్షుడు కుమార్ యాదవ్**



రామగిరి, ప్రభాతవార్త.
కాంగ్రెస్ చెప్పున్నట్లు వ్యవసాయానికి మూడు గంటల ఉచిత విద్యుత్ కావాలా ? లేక కెసిఆర్ అవలంబిస్తున్న మూడు పంటలు కావాలా... రైతులు తేల్చుకోవాల్సి న సమయం వచ్చిందని మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రత్నాపూర్ రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటలు ఉచిత విద్యుత్ చాలని పేళన చేస్తున్నాడని విమర్శించచారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు మాటలకు కొనసాగింపుగా రేవంత్ తెలంగాణ వ్యవసాయాన్ని ధ్వంసం చేయడానికి కుట్ర పన్నుతున్నాడని ఆయన విమర్శించారు. ఒకవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతును రాజును చేయడమే లక్ష్యంగా 24గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడిసాయంగా రైతు బంధు, రైతు మృత్యువాత పడితే ఆయన కుటుంబానికి అండగా నిలవడానికి రైతు భీమా అమలు చేస్తుంటే కాంగ్రెస్ వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఈ రోజు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 40లక్షల ఎకరాలకు సాగునీరు అందించి, 24గంటల కరెంట్‌తో మరో 60లక్షల ఎకరాలకు నీటి కొరతను తీర్చి రైతు పండించిన ప్రతి గింజను కేంద్రం కొన్నా, కొనకున్నా కొనుగోలుచేసి వారం రోజుల్లో రైతు ఖాతాల్లో డబ్బులు వేస్తున్న ఘనత కెసిఆర్ సర్కారుదేనని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మేదరవేని శారద, సర్పంచ్ పల్లె ప్రతిమ, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఎంపిటిసి ధర్మల రాజసంపత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణా రెడ్డి తదితరులున్నారు.

# గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షను చేపట్టారు. నిరసన దీక్షకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యను అధిక ప్రాధాన్యం ఇస్తూ అధిక సంఖ్యలో సంక్షేమ గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటు చేసిందని, ఆరేళ్ల గడిచినా స్వంత భవనాలు నిర్మించలేదని, ఉపాధ్యాయులను తగినంత మందిని నియమించలేదని, ఉన్నత ఉపాధ్యాయులపై పని భారం పడుతుందని అన్నారు. గత ఐదేళ్లగా గురుకుల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు కూడా నిర్వహించలేదని, ఫలితంగా చాలా గురుకులాల్లో రెగ్యులర్ స్టాఫ్ నియమించ బడలేదని, విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచుతా మని, రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెలిపినప్పటికీ నేటి వరకు సంబంధిత ఉత్తర్వులు జారీ చేయలేదని అన్నారు. నిరసన దీక్ష అనంతరం డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని ర్యాలీగా వెళ్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకు అందజేశారు. నిరసన దీక్షలో వివిధ సొసైటీలకు సంబంధించిన సోషల్ వెల్ఫేర్, మైనారిటీత వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, గురుకుల ఉపాధ్యాయులు ఎం.రమేష్, బి.గోపి, ఎం.రాజ్‌నారాయణ, ఆర్.అనూష, రహీం, ఎంకె.రాజు, పి.సుచరిత,ఆర్.శ్రీనివాస్ తదితరు లున్నారు.

# పార్టీని బ్రతికించి కెసిఆర్‌ను మళ్లీ సిఎంగా చూడాలన్నదే ఆకాంక్ష

**- మా అయిదుగురిలో ఎవరికి టిక్కెట్ ఇచ్చిన గెలిచి తీరుతాం**
**- కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి వెల్లడి**



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీని బ్రతికించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను మరోసారి చూడాలనేదే పార్టీ శ్రేణుల ఆకాంక్షని కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు వరుస నిలిపిందని ఆయన తెలిపారు. దేశంలోనే రైతాంగ సమస్యలను ప్రధాన ఏజెండా తీసుకొని జాతీయ స్థాయిలో కూడా రైతులను ఉద్యమింపజేయాలని, రైతు సంక్షేమమే తన ధ్యేయంగా పార్టీని విస్తరింపజేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు, పేదల వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని మనో హర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసే అభివృద్ధి పనుల పట్ల రామగుండం నియోజక వర్గంలోని ప్రజలు, పార్టీ శ్రేణులందరూ కూడా సంతృప్తిగానే ఉన్నారని ఆయన తెలిపారు. అయితే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేస్తున్న అవినీతి, అక్రమాల పట్ల ప్రజలు అసంహించుకుం టున్నారని ఆయన ఆరోపిం చారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరిట అనేక మంది యువకుల వద్ద డబ్బులు వసూలు చేసి పార్టీకి కలకం తెచ్చారని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో మూడు పర్యాయాలు తాను అధ్యక్షునిగా గెలిచానని, ఇందులో ఆయన ప్రతీ సారి అధ్యక్షునిగా ఉన్న తనపై వేరే అభ్యర్థిని పోటీలో దింపి ఓటమి పాలయ్యాడని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా తనపై ఒక అభ్యర్థిని నిలిపి మూడవ స్థానంలో ఫలితం పొందారని ఆయన పేర్కొన్నారు. కన్నాల, రాణాపూర్ గ్రామాలకు నాలుగు పర్యాయాలు సర్పంచ్‌గా చేసిన తనను, మూడు పర్యాయాలుగా కేశోరాం ఫ్యాక్టరీకి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షునిగా గెలిచిన తనను ఏనాడు సహకరించలేదని, అయినప్పటికీ తనకు వ్యతిరేకంగా అభ్యర్థిని పెట్టి స్వయంగా ఎమ్మెల్యే ప్రచారం చేసినప్పటికీ తనను కార్మికులు గెలిపించారని ఆయన గుర్తు చేశారు. అయితే గతంలో ఒకసారి తాను ఓటమి పాలు అయినట్లు తెలిపారు. ఏది ఏమైనా రామగుండం నియోజక వర్గం నుంచి పార్టీ శ్రేయోభిలాములు, ప్రజల కోరిక మేరకు తనకు కూడా ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మున్సిపల్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ ఆశిస్తున్న విధంగానే తాను కూడా ఎమ్మెల్యే టికెట్‌కు ఆశిస్తున్నానని తెలిపారు. ఈ నలుగురితోపాటు ప్రజా ఆశీర్వాద యాత్రలో తాను పాల్గొంటున్నట్లు తెలిపారు. పార్టీ ఎమ్మెల్యే కావాలనే కోరిక కంటే ఎక్కువ కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నదే తమ బలమైన ఆకాంక్షని తెలిపారు. కోరుకంటి చందర్ అవినీతి, అక్రమాలతో ప్రజలకు దూరమయ్యాడని, అందుకే తనను వ్యతిరేకిస్తూ పార్టీ శ్రేణుల్లో తాము ఉన్నామని తెలుపడానికే ఈ యాత్ర చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కేశోరాం సిమెంట్ కర్మాగారం ప్రధాన కార్యదర్శి ఎండి.ఫయాజ్, ఎండి.యూసుఫ్, ఎండి.ఖలీద్, రాణాపూర్ సర్పంచ్ కాదాసి తిరుపతి, ఖాధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా పౌర పఠన మందిరం



ముస్తాబాద్, ప్రభాతవార్త.
మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో సుమారు లక్షా యాభై వేల రూపాయల నిధులతో పౌర పఠన మరింద హడావుడిగా ఏర్పాటు చేసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సమయంలో ప్రారంభించారు. కొత్తలో కొద్ది రోజులు రోజూ తీసినా ఈ మధ్య కాలంలో సరిగా తీయడం లేదని వార్డు మెంబర్ పల్లె సత్యం అధికారుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సమయ పట్టిక ఏర్పాటు చేసి, ఆ సమయం ప్రకారం పౌరులకు అందుబాటులోకి తేవాలని కోరారు.

## మాన మనుగడకు మొక్కలు ప్రాణాధారం



**- మున్సిపల్ చైర్ పర్సన్‌డాక్టర్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి పట్టణంలో 9వ విడత హరితహారంలో భాగంగా 3వ వార్డు నందు కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి ఆధ్వర్యంలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలను మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి వార్డు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు ఎంతో దోహద పడుతాయని, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో హరితహారంలో భాగంగా ప్రతి వార్డులో ఇంటింటికి పూల, పండ్ల మొక్కలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, వార్డు ప్రజలు, లయన్స్ క్లబ్ మెంబర్స్ ఇమాం అలీ, అతీక్ తదితరులున్నారు.

## గోరింటాకుతో అనారోగ్యం భారీన పడకుండా ఉండొచ్చు

**- కాంగ్రెస్‌నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.
గోరింటాకుతో అనారోగ్యం భారీన పడకుండా ఉండవచ్చని, దీనిని ఆయుర్వేదం కూడా తెలియజేస్తుందని కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు గోరింటాకు పండుగ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మహిళతో పాల్గొని గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక ఆట పాటలతో వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆషాడ మాసంలో గోరింటాకు ప్రత్యేకతను ఈ సందర్భంగా ఆమె వివరించారు.



ములుగు వార్త

# కేసిఆర్ దృష్టిలో ములుగు జిల్లా అభివృద్ధి..!

-రాజశ్రీ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు -ప్రజల ఆదరణ పొందుతున్న కొమురం నర్సయ్య -అమెరికా తానా సభ నుండి హైద్రాబాద్‌కు చేరిన ఎర్రబెల్లి -కొమురం నర్సయ్య ఆశాభావాన్ని అభినందించిన మంత్రి -మేడారంలో దేవతల దర్శనం, పూజారుల సన్మానం



మేడారం, ప్రభాతవార్త : ఏజెన్సీలో వెనుకబడిన ములుగు జిల్లా కేసిఆర్ దృష్టిలో ఉన్నట్లు ఎర్రబెల్లి తెలిపారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ముంద్రాతి రాజశ్రీ, కొమురం నర్సయ్య, ముంద్రాతి శ్రీనివాస్, మంకిడి నర్సయ్య తెలిపారు. సోమవారం మేడారాన్ని సందర్శించి వనదేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ .. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అమెరికాలో నిర్వహించిన తానా సభకు హాజరై వారం రోజులకు తిరిగి హైద్రాబాద్‌కు వచ్చినట్లు ఈ విషయం తెలుసుకుని తాము వెళ్ళి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి టిక్కెట్టును ఆశిస్తున్నట్లు తెలుపగా ములుగును ఎంతో అభివృద్ధి చేయాలని, కేసిఆర్ పదే పదే మంత్రి వర్గ సమావేశంలో చెప్పేవారన్నట్లు వారు తెలిపారు. ప్రతిభా వంతుడైన అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్నట్లు ఈ విషయాన్ని కేసిఆర్ దృష్టికి తీసుకు వెళ్ళి టిక్కెట్ వచ్చే విధంగా కృషి చేస్తానన్నట్లు చెప్పారు. అంతేకాకుండా కొమురం నర్సయ్య ఉపాధ్యాయుడుగా 40 సంవత్సరాల కాలం పాటు పనిచేసి ఏజెన్సీ ప్రజలకు సుపరిచితుడని ఆ విషయం తనకు ఎన్నడూ తెలుసని చెప్పారు. కొమురం నర్సయ్యను ఎర్రబెల్లి అభినందించినట్లు రాజశ్రీ బీఆర్ఎస్ నాయకులకు తెలిపారు. ప్రజలతో మమేకమైన గ్రామాలలో పర్యటిస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నట్లు ఈ విషయం తనకు గత సంవత్సరమే వచ్చినట్లు రెండు, మూడు దఫాలుగా కొమురం నర్సయ్య తనను కలిసినట్లు తెలిపారన్నారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గిరిజన సంఘాల నాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులను, సమ్మక్క సారలమ్మ పూజారులు శాలువాలతో సన్మానించారు. తప్పకుండా సమ్మక్క సారలమ్మ దేవతలు దీవెనలు కొమురం నర్సయ్యకు ఉంటాయని పూజారులు అన్నారు. దేవతలకు మొక్కిన భక్తులు కోరికలు నెరవేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 మండలాల సర్పంచ్‌లు, సమ్మక్క సారలమ్మ పూజారులు, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం సర్పంచ్ చిడెం బాబురావు, తాడ్వాయి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధం వైపు అడుగులు వేసిన జిల్లా ఎస్పీ గౌష్‌ఆలం

-స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టిన పోలీసు శాఖ -పరిసరాల పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలన్న ఎస్పీ



ములుగు, ప్రభాతవార్త : ఏజెన్సీలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టడికి అహర్నిశలు శ్రమించే పోలీసు శాఖకు బాస్ అతడు. అనుక్షణం అప్రమత్తతో అనేక సవాళ్ళతో ముడిపడి ఉన్న కొలువులో ఉన్న తనదైన శైలిలో ఎన్నో సామాజిక, సాంస్కృతిక, పాలనాపరమైన కార్యక్రమాలు చేపడుతూ తనదైన శైలిలో తన యొక్క మార్కును చెప్పకనే చెబుతూ పారిశుద్ధ్య నిర్వహణలో స్వచ్ఛభారత్ కార్యక్రమానికి నడుం బిగించిన వ్యక్తి ఎస్పీగౌష్‌ఆలం ఐపిఎస్. ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం అనేక మార్పులతో పోలీసు శాఖకు ప్రజలకు మరింత దగ్గర చేశారు. జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్, జిల్లా పోలీసు కార్యాలయం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు సిబ్బందిచే కలిసి విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ తన జీవన క్రమంలో పరిశుభ్రత అనేది మనమందరం పాటించాల్సిన నియమాలతో అతి ముఖ్యమై నదని అన్నారు. ఆరోగ్యవంతమైన జీవితానికి పరిశుభ్రత చాలా అవసరమని అది మన శరీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని, వర్షాకాలం అయినందున పరిసరాలలో పేరుకు పోయిన చెత్త, వ్యర్థ పదార్థాల వలన అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున సిబ్బంది యొక్క ఆరోగ్యరీత్యా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ మనకు మనం సైతం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పారిశుద్ధ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గౌష్‌ఆలం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ ఆపరేషన్/ఎంటీవో కిరణ్, ఆర్ఎస్ఐ నిర్మల, డ్యూటీ ఆఫీసర్ జలీల్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

30 సార్లు రక్తదానం చేసిన పోషన్నకు, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రమేష్‌లకు సన్మానం



ములుగు, జూలై 17, ప్రభాతవార్త : ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో 1992 వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సాదీ వెల్లిన వారు, హైదరాబాద్‌లో ఉంటున్న వారు హనుమకొండ తదితర ప్రాంతాలలో స్థిరపడిన వారందరు కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో 30 సార్లు రక్తదానం ఇచ్చి ఇటీవల గవర్నర్ తమిలిసై సౌందర రాజన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బరిగెలపల్లి ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్నను తోటి మిత్రులు శాలువాతో సన్మానించారు. గత 15 సంవత్సరాలుగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధిస్తున్న ఇద్దరు విద్యార్థులకు మొదట రూ. 1000, 2000, 3000 నుండి 5 వేలు సహాయం చేస్తున్న గంధం రమేష్, కొత్తపల్లి పోషన్నలను అందరు అభినందించారు. ఈ సందర్భంగా ఐదుగురు మిత్రులతో ఒక కమిటీ వేయడం జరిగింది. సభ్యులుగా పైడిమల్ల భాస్కర్, వెల్దండి సదానందం, కొత్తపల్లి పోషన్న, సముద్రాల వెంకటేశ్వర్లు, శెట్టి శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు.

## ఆగస్టులో మాదిగల విశ్వరూప బహిరంగ సభ



ములుగు, జూలై 17, ప్రభాతవార్త : హలో మాదిగ చలో హైదరాబాద్ పేరున ఆగస్టు రెండో వారంలో మాదిగల విశ్వరూప బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎంఎస్‌పి టౌన్ ప్రసిడెంట్ మరాటి రవీందర్ మాదిగ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. మంద క్రిష్ణ మాదిగ తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ, నాయకులు వావిలాల సాంబశివరావు, పడిదల సతీష్ మాదిగ, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్



పర్వతగిరి, జూలై 17, ప్రభాతవార్త : పర్వతగిరి మండల కేంద్రంలోని రాజుపేట రాజుకు ఇటీవల గుండెపోటుతో హాస్పిటల్‌లో చేరి చికిత్స పొంది క్షేమంగా ఇంటికి వచ్చిన అతన్ని సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్ అందజేశారు. వీరితో పాటు బిఆర్ఎస్ మండల రైతు సంఘం అధ్యక్షులు వెంకట్రాజ్యం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, ఆడెపు మధు తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి



రాయపర్తి, జూలై 17, ప్రభాతవార్త : మండలంలోని ఊకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వార్డు మెంబర్లు బుర్ర రామ్మూర్తి తండ్రి బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం దశ దిన కర్మ కార్యక్రమంలో జడ్పిటిసి రంగకుమార గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొండూరు ఉపసర్పంచ్ కొమ్ము రాజ్, పార్టీ ముఖ్య నాయకులు లక్ష్మన్‌నాయక్, సదాశ్రీను, లెక్కల నారాయణరెడ్డి, పాము మనోహర్, ఊకల్ ఉపసర్పంచ్ యాకయ్య, పోలేపాక బిక్షపతి, సంకినేని ఎల్లస్వామి, దీకొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ పేరుతో అక్రమాలు

## అక్రమాల తెర వెనుక అధికార పార్టీ లీడర్లు.. గందరగోళంలో కాలనీ గుడుసేవాసులు



మామునూర్ జూలై17 (ప్రభాతవార్త): ఎండనక, వానక 20 సంవత్సరాలు కాలిన కడుపుతో పస్తులుండి, కారు చీకట్లో ఇదే జీవితం, ఇక్కడే నీడగా సాగిన పోరాటానికి కమ్యూనిస్టుల సహకారంతో ఆశయాలు, ఆశలు చిగురించేలా ఆనవాళ్లు ఏర్పాటు చేసుకొని జీవిత హక్కుల కోసం, హక్కు పత్రం కోసం నమోదు ప్రక్రియ సాగుతున్న తరుణంలో అభివృద్ధి పేరుతో అధికార పార్టీ లీడర్ల అక్రమాలకు తెరలేపడంతో గుడిసే వాసులు గందరగోళంలో పడ్డారు. గుడిసే వాసులు, కమ్యూనిస్టులు అందించిన పూర్తి వివరాల ప్రకారం ఖిలా వరంగల్ మండలం 42వ డివిజన్ లెనిన్ నగర్ ప్రాంతంలో అభివృద్ధి కమిటీ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు పేదలు వేసుకున్న గుడిసెలకు 58 59 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు చేపడితే కదిలిన రాష్ట్ర ప్రభుత్వం 58 జీవోను తీసుకువచ్చింది. దానికి అనుగుణంగా గుడిసె వాసులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం దానిని ఆసరా చేసుకొని లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు బాధ్యతగా ప్రజలందరికీ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించాల్సిన వ్యక్తులే పక్కదోవ పట్టిస్తూ భూ ఆక్రమణకు పాల్పడుతున్నారని తెలిపారు. లీడర్ల ఒకే కుటుంబంలో మూడు పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్న పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టాల పంపిణీ కార్యక్రమం అనేది స్థానిక ఎమ్మెల్యే చొరవ, కృషి ఫలితంగా జరుగుతున్న పట్టాల పంపిణీలో లోపాలను స్థానిక ఎమ్మెల్యే బాధ్యతగా తీసుకొని చర్యలు చేపట్టాలని వేడుకున్నారు. తలోత్తిన సమస్యలపై చర్యలు లేకుంటే గుడిసే వాసుల ఆధ్వర్యంలో ఇతర సంఘాల సహకారంతో మళ్లీ కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుందని తెలియజేశారు.




# క్రీడాకారుని ఆపరేషన్‌కు ప్రభుత్వ ఆర్థిక సహాయం

## లక్ష రూపాయల ఎల్ఓసీని అందించిన ఎమ్మెల్యే నరేందర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: ఖిలా వరంగల్ తూర్పు కోటకు చెందిన గంగరబోయిన శ్రీనివాస్ కుమారుడు గంగరబోయిన శివకుమార్ ఫుట్‌బాల్ జాతీయ క్రీడాకారుడిగా క్రీడల్లో పాల్గొన్న సమయంలో మోకాలికి గాయం అయ్యి ఇబ్బంది పడుతుంటే ఆపరేషన్ కోసం లక్షలు ఖర్చు అవుతుందని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నీమ్స్ హాస్పిటల్‌లో ప్రభుత్వ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా ఎమ్మెల్యే బాధితులకు లక్ష రూపాయల ఎల్ఓసీ చెక్కును సోమవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాన్‌షాపును నడిపించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీనివాసు కుటుంబానికి సీఎం కేసీఆర్ ఎల్ఓసీ ద్వారా వైద్యానికి ఆర్థిక సహాయం అందించామని ఇలాగే అనేక మంది ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద చికిత్స నిమిత్తం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భోగి సువర్ణ, సురేషన, ఓని భాస్కర్, పుర్కాన్‌నాయకులు, సంగరబోయిన చందర్, లబ్దిదారులు, గంగరబోయిన శ్రీనివాస్ ఉన్నారు.

# బత్తుల సత్యం త్వరగా కోలుకోవాలి

## ఎంసిపిఐ నాయకులు గోరంటల శరత్‌బాబు



వరంగల్ జూలై17 (ప్రభాతవార్త): వరంగల్ జిల్లా పోపా సంయుక్త కార్యదర్శి సీనియర్ పాత్రికేయులు బత్తుల సత్యం త్వరగా కోలుకోవాలని ఎంసిపిఐ నాయకులు గోరంటల శరత్‌బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 14న సత్య తీవ్రమైన చాతినొప్పితో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కావడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ వైద్యులు హైద్రాబాద్‌కు తీసుకు వెళ్లాలని సూచించడంతో కుటుంబ సభ్యులు ఆయనను హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పతికి తరలించారు. అక్కడ ఆయనకు రెండు రోజులు కృత్రిమ శ్వాస అందించి ఈనెల 16న చాతిలో ఫేస్‌ముకర్ మిషన్‌ను అమర్చారు. దీనితో ఆయన ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులు భగవంతున్ని కోరుకుంటున్నారు. గోరంటల శరత్‌బాబు ఫోన్‌ద్వారా ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని క్షేమంగా త్వరలో ఇంటికి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భద్రన్న మృతి చెందడం బాధాకరం

## హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

ఎల్కతుర్తి జూలై17 (ప్రభాతవార్త): మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో సోమవారం ఉదయం అనారోగ్యంతో చికిత్స పొందుతూ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బొంకురి బద్రయ్య 53 మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ఒడితల సతిష్ కుమార్ పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరము మాట్లాడుతూ బొంకురి భద్రయ్య మృతి చెందడం బాధాకరం పార్టీకి తీరనిలోటని కుటుంబ సభ్యులకు ఓదార్పి బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో అధ్యక్షులు రవీందర్ గౌడ్, గొల్లే మహేందర్, వై.స్వామి, రైతు వేదిక మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, సర్పంచ్ నిరంజన్ రెడ్డి, ఎంపిటీసీ బొంకురి రజిత, కడారి రమ సాతురి వెంకన్న, ఒడితెల యువసేన అధ్యక్షులు చిల్లి గౌడ్, వినయ్ గౌడ్, టి.ఆర్.ఎస్ నాయకుల అభిమానులు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.



# బెటాలియన్ రెటైర్డ్ ఎఆర్ ఎస్.ఐ అకాల మరణం



మామునూర్ జూలై17 (ప్రభాతవార్త): మామునూర్ క్యాంప్ నాలుగవ బెటాలియన్ లో విధులు నిర్వహించి రెటైర్డ్ అయిన ఎఆర్ ఎస్ఐ వలి 76, పెన్షన్ పూర్ గ్రామానికి చెందిన పోలీస్ అధికారి అకాల మరణంలో వారి కుటుంబం, సహోద్యోగులు కన్నీరుమున్నీరు అయ్యారు. నాలుగవ బెటాలియన్ పోలీస్ రిటైర్డ్ అసోసియేషన్ వెల్ఫేర్ సంఘం తెలిపిన వివరాల ప్రకారం పెన్షన్ పూర్ గ్రామానికి చెందిన ఎండి వలి ప్రమాదవశాత్తు బాత్ రూంలో కాలు జారి పడిపోవడం వలన చిన్న మెదడుకు బలమైన గాయం కరణంగా హాస్పటల్లో సోమవారం తుదిశ్వాస విడిచారు. సంఘం తరుపున మృతుడు ఎండి వలి నివాసానికి చేరుకొని మృతిడి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి రెటైర్డ్ సంఘం తరుపున పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం అధ్యక్షుడు రంగరాజు ప్రకాష్, గౌరవ అధ్యక్షుడు చెలిమల సత్తయ్య, జనరల్ సెక్రటరీ ఇనుగాల జోగిరెడ్డి, గౌరవ సభ్యులు ఎండి ఘఫర్, ఎండి సర్వర్, ఎస్.డి ఖాజా, జి మధు, పి లాబన్, సాల్మన్ రాజ్ తదితరులు అంత్యక్రియలో పాల్గొన్నారు.

# క్రీడాకారుని ఆపరేషన్ కు ప్రభుత్వ సహాయం

## లక్ష రూపాయల ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే నన్నపునేని



మామునూర్ జూలై17 (ప్రభాతవార్త): ఖిలా వరంగల్ తూర్పు కోటకు చెందిన గంగరబోయిన శ్రీనివాస్ కుమారుడు గంగరబోయిన శివ కుమార్ ఫుడ్ బాల్ నేషనల్ ప్లేయర్ క్రీడల్లో పాల్గొన్నా సమయంలో మోకాలికి గాయం జరగడం వలన ఆపరేషన్ కోసం అక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని ఆనే విషయాన్ని కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ నీమ్స్ హాస్పటల్ లో ప్రభుత్వ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా బాధితులకు లక్ష రూపాయల ఎల్.ఓ.సి ని సోమవారం అందించారు పాన్ షాపు నడిపించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీనివాస్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ సహాయం చేకూరిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, ఓని భాస్కర్, పుర్ఖాన్, నాయకులు సంగరబోయిన చందర్, లబ్దిదారుడు గంగరబోయిన శ్రీనివాస్ ఉన్నారు.

# మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: ఇటీవల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని వరంగల్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల తన జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి.

# జనగామ వార్త

## భిక్షాటన చేసిన జీపీ ఉద్యోగులు

బచ్చన్నపేట, జూలై 17 (ప్రభాతవార్త) :



జీపీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మండలకేంద్రంలో జీపీ ఉద్యోగులు భిక్షాటన చేశారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు జంగిటి నరేష్, మిన్నాలపురం జలేందర్లు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జీపీ సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, శ్రీనివాస్, అశోక్, నాగయ్య, కిష్టయ్య, లలిత, నర్సమ్మ, పోషయ్య, శ్రీనివాస్, కరుణాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఉప్పలమ్మ దేవాలయం ఆవరణలో అన్నప్రసాదం పంపిణీ

జనగామ టౌన్, జూలై 17 (ప్రభాతవార్త) :



జనగామ జిల్లాకేంద్రంలోని 27 వార్డులోని శ్రీ ఉప్పలమ్మ సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో ఆషాడమాసం చివరి ఆదివారం రోజున అమ్మవారికి శాకాంబరి కార్యక్రమం ఘనంగా నిర్వహించుకుని సోమవారం దేవాలయ పూజారి వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 400మందికి అన్నప్రసాదం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, ఈవో చిందం వంశీ, కూర గాయల లింగయ్య, ఒరుగంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

పాలకుర్తి, జూలై 17 (ప్రభాతవార్త) :

ఈనెల 21న జనగామలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మహజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్‌చార్జి జె.సుధాకర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు చెరుపల్లి యాదగిరి స్వామి అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాలు 29సంవత్సరాలుగా ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని చెప్పారు. మాదిగ జాతి అంతిమ లక్ష్యమైన ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ సాధనకొరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ జరగనుందని, సభ విజయవంతం కొరకు ఈనెల 21న జనగామ జిల్లాకేంద్రంలో జరుగు జిల్లా సన్నాహక సమావేశానికి మందకృష్ణ మాదిగ, జనగామ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా మండలంలోని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంఘం నాయులు రాజశేఖర్, జలగం నరేష్, గ్యార వెంకన్న, సాయిలు, ఎల్లయ్య, మల్లయ్య, రాజు, రవీందర్ పాల్గొన్నారు.

# అవసరార్థులను ఆదుకునే లయన్స్ సేవాసంస్థ విస్తరించాలి

**- లయన్ కన్న పరశురాములు**

జనగామ టౌన్, జూలై 17 (ప్రభాతవార్త) :




సమాజంలోని అవసరార్థులను అవసర సమయంలో ఆదుకునే లయన్స్ సేవాసంస్థ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని, సేవా తత్పరత గల స్థితిమంతులైన పౌరులు ఈ సంస్థలో చేరాలని 320ఎఫ్ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ మల్లిపుల్ సంయుక్త కార్యదర్శి లయన్ కన్న పరశురాములు కోరారు. ఆదివారం రాత్రి రమాదేవి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ 33వ కార్యవర్గం, లయన్స్‌క్లబ్ జనగామ పెరల్స్, లయన్స్‌క్లబ్ జనగామ సెంట్రల్ చార్టర్ కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్న పరశురాములు మాట్లాడుతూ ప్రస్తుత జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు తలపెట్టిన ఉచిత అల్పాహార అన్నప్రసాద వితరణ కార్యక్రమం హన్మకొండ, వరంగల్, తొర్రూరుతోపాటు జనగామ చంపక్‌హిల్స్ మాతా శిశుసంరక్షణ ఆస్పత్రిలో జూలై 1నుంచి ప్రారంభించిన ఉదయం అల్పాహారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం సంవత్సరం పాటు కొనసాగుతుందని, ఈ ప్రత్యేక సేవా కార్యక్రమంలో భాగస్వాములైన లయన్స్ సభ్యులను అభినందించారు. వసుదైక కుటుంబం లయన్స్ సంస్థలో సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని అంటూ సేవాభిలాషులందరు ఈ సంస్థలో చేరాలని కోరారు. ఈసందర్భంగా లయన్స్‌సంస్థలో చేరిన నూతన సభ్యుల చేత రీజియన్ చైర్మన్ కె.రాజశేఖర్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఇన్స్టాలేషన్ అధికారిగా పాల్గొన్న సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ డా.కె.చంద్రశేఖర్ ఆర్య మూడు లయన్స్‌క్లబ్‌ల నూతన కార్యవర్గం సభ్యులు ప్రత్యేకించి కార్యనిర్వాహకులైన అధ్యక్ష, కార్యదర్శి కోశాధికారిల బాధ్యతలను క్షుణ్ణంగా వివరించారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షునిగా శ్రీభాష్యం రఘు, కార్యదర్శిగా పాశం శ్రీశైలం, కోశాధికారిగా వడిశర్ల ప్రవీణ్‌కుమార్, పెరల్స్‌క్లబ్ అధ్యక్షునిగా వి.వివేకానందరావు, కార్యదర్శిగా సి.సాయినికేతన్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.అభిరామ్, సెంట్రల్ క్లబ్ అధ్యక్షునిగా బైరగోని శ్రీనివాస్, కార్యదర్శిగా రాసాల బాలరాజు, కోశాధికారిగా అవ్వారు విజయకుమార్ వారి బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. 2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ అభ్యర్థిగా ఆబాద్ క్లబ్‌కు చెందిన పూర్వ రీజియన్ చైర్మన్ వి.ప్రసాదరావును పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా.డి.లవకుమార్‌రెడ్డి సభకు పరిచయం చేసి తీర్మానం ప్రవేశపెట్టగా కరతాళ ధ్వనుల మధ్య ఆమోదించారు. ఆగస్టు 2న జరుగనున్న 8వ జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకారోత్సవం వేదుక బ్రోచర్‌ను ఈ సమావేశంలో ఆవిష్కరించారు. జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సిహెచ్.వెంకటర మణారెడ్డి మాట్లాడారు. నూతన కార్యవర్గాలను అభినందిస్తూ జిల్లా జీఎస్‌టి కోఆర్డినేటర్ వి.ప్రసాదరావు, జోన్‌చైర్మన్ పి.వెంకటొ ఓడ్డి, పురప్రముఖులు శ్రీభాష్యం శేషాద్రి, జిల్లానాయకులు పి.జయపాల్‌రావు, పెద్ది వెంకటనారాయణ గౌడ్, చిక్ర ఉపేందర్‌రెడ్డి, ఎన్.రవీందర్, ఎ.ప్రభాకర్‌రావు, మార్గం ప్రభాకర్, జి.ప్రమోద్‌కుమార్, కృష్ణజీవన్ బజాజ్, గట్టురాధాకృష్ణ, రేనుకుంట్ల క్రిష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

# సామాజిక ఆరోగ్యకేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలి

జఫర్‌గఢ్, జూలై 17 (ప్రభాతవార్త) :



సామాజిక ఆరోగ్యకేంద్రంలో అన్ని విభాగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట స్పెషలిస్ట్ డాక్టర్‌ను నియమించాలని పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో ప్రజలకు అనేక వ్యాధుల బారినపడినప్పుడే అవకాశం ఉందన్నారు. సామాజిక ఆరోగ్యకేంద్రంలో సరిపడా సిబ్బంది, డాక్టర్లు లేకపోవడంతో పేద ప్రజలు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్లడం జరుగుతున్నది గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఏఎన్ఎంలను, స్టాఫ్‌నర్సులను నియమించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలియచేశారు. ప్రతి విభాగానికి సంబంధించిన ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్ ప్రజలకు అవసరపడే ప్రతీ డాక్టర్లను వెంటనే నియమించాలని లేనిపక్షంలో పదిరోజుల వరకు వేచి చూసి జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ ఆఫీసును పెద్దఎత్తున ముట్టడి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎండి.షబానా, కాట సుధాకర్, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, వెంకటమ్మ, సిద్దం సోమన్న, శ్రీనివాస్, కొమురయ్య, రాజు, రవి, ఊర్మిళ, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

**ఉచిత విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యలు విడ్డూరం**

**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు**

పాలకుర్తి, జూలై 17 (ప్రభాతవార్త) :



తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీదేనని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రైతులకు ఉచిత కరెంట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ సోమవారం మండలంలోని పాలకుర్తి, ముత్తారం రైతువేదికల వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశాలకు మంత్రి హాజరై మాట్లాడుతూ ఉచితం విద్యుత్‌సరఫరాపై కాంగ్రెస్‌పార్టీ మూర్ఖంగా మాట్లాడుతున్నదని వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్‌దేనని, అత్యధికంగా ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేశారని రైతులు కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, స్టార్టర్లు, ఎండిపోయిన పైర్లు, ఎరువులు, వితనతనాల కొరత, నకిలీలు, సాగునీరు లేక కరెంటురాక అంతా ఆగమాగం ఉండేదని అందుకే అరవై ఏళ్ల కాంగ్రెస్‌పాలనకు చరమగీతం పాడారని అన్నారు. ఉచితం విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని అన్నారు. ఇదే దశలో సీఎం కేసీఆర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి కాళేశ్వరం వంటి ప్రపంచంలోనే అతిగొప్ప ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. తద్వారా భూముల విలువలు పెరిగాయని, అమ్మేవారే లేకుండా పోయారని, అలాగే రైతుల ఆత్మగౌరవం పెరిగిందని, ఆ విధంగా అనేక చర్యలను సీఎం కేసీఆర్ తీసుకున్నారని అన్నారు. కేవలం 3గంటలపాటు కరెంటు చాలు అనడం అవగాహన రాహిత్యం అన్నారు. ఒక గంటలో ఒక ఎకరం పారడం కూడా సాధ్యం కాదన్నారు. కరెంటుపై కాంగ్రెస్ ఫోటోలు మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి.మదార్, మార్కెట్‌చైర్మన్ పేరం రాము, మండలపార్టీ అధ్యక్షులు పి.నవీన్, ఆయా గ్రామసర్పంచ్‌లు వి.యాకాంతరావు, జరుపుల మోజీబాలునాయక్, ఇమ్మడి ప్రకాష్, బాలునాయక్, శాంతి, భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, రామచంద్రయ్యశర్మ, ఎంపీటీసీలు ఎడవెల్లి పురుషోత్తం, లలిత, రైతు కోఆర్డినేటర్ కత్తుల యాకయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్‌ఖాన్, నాయకులు కరుణాకర్‌రెడ్డి, సోమయ్య, దేవానాయక్, ఎల్లయ్య, రాఘవరావు, శంకరయ్య,గోపాల్, రైతులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 17 ప్రభాతవార్త :* సీఎం కేసీఆర్‌ను విమర్శించేస్థాయి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి లేదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి కావురమెక్కి గుండాలెక్క ప్రగతి భవన్‌ను పేల్చివేస్తానని, ధరణిని రద్దుచేస్తానని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి రైతులతో పెట్టుకుంటున్నావు బిడ్డా బేషరతుగా క్షమాపణ చెప్పాలని రైతులు ప్రతిఘటించాలని కోరారు. మూడుగంటల కరెంటు ఏ రకంగా సరిపోతుంది. టీడీపీ హయాంలో వ్యవసాయం దండగ అని బషీర్‌బాగ్‌లో రైతులను పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపారని పేర్కొన్నారు. వైఎస్ఆర్ హాయంలో ఉదయం 6గంటలు, సాయంత్రం మూడుగంట కరెంటు వల్ల మోటార్లు కాలిపోయాయని విమర్శించారు. బీఆర్ఎస్



వచ్చిన తరువాత నాణ్యమైన 24గంటల కరెంటు ఇస్తుంటే రేవంత్‌రెడ్డి అమెరికాలో సిగ్గులేకుండా మాట్లాడడమే కాకుండా విర్రవీగి కేసీఆర్, కేటీఆర్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. సీఎం కేసీఆర్ రీ డిజైనింగ్ చేయించి రైతును రాజును చేయడానికి మిషన్ భగీరథ ద్వారా చెరువులు మరమ్మతులు చేయించారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో రాష్ట్రంలో 24గంటల కరెంటు 72లక్షల రైతులకు 72వేల కోట్లు కేటాయించడంతో కేసీఆర్‌ను ఐక్యరాజ్య సమితి మెచ్చుకుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి మాటలపై ప్రతీ గ్రామంలో రైతుసంఘాల మధ్య చర్చ జరగాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలోని 38రైతు వేదికలవద్ద రైతుసదస్సు లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మీదికొండ గ్రామానికి చెందిన శివరాత్రి మల్లయ్య రోడ్డుప్రమాదంలో మృతిచెందగా అతని భార్య పూలమ్మకు రైతుబీమాకు చెందిన రూ.5లక్షల విలువైన నగదు ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి ఆకుల కుమార్, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రం రాజు, మార్కెట్ వైస్‌చైర్మన్ చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, జిల్లా నాయకుడు తోట వెంకన్న, గుర్రం శంకర్, అజయ్‌రెడ్డి, తోటసత్యం పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల భిక్షాటన



*రఘునాథపల్లి, జూలై 17 ప్రభాతవార్త :* తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులపట్ల అవలంభిస్తున్న మొండివైఖరికి నిరసనగా సోమవారం జీపీ ఉద్యోగ, కార్మికసంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్ ఆధ్వర్యంలో 12వ రోజు సమ్మెలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులంతా కలిసి డప్పుచప్పుళ్లతో మండలకేంద్రంలోని దుకాణాల వద్ద భిక్షాటన చేశారు. ఈసందర్భంగా ఉమ్మగోని రాజేష్ మాట్లాడుతూ జీపీ ఉద్యోగ కార్మికులంతా నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపట్ల నిర్లక్ష్య వైఖరి లవలంభిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా కష్టకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామపంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీపీ ఉద్యోగ, కారినమకుల వేతనం, ఉద్యోగ భద్రత పట్ల మొండివైఖరి సమస్య పరిష్కారం చూపాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీపీ కార్మికసంఘం జనగామ జిల్లా గౌరవ అధ్యక్షుడు గూడూరు భాస్కర్, చిల్పూర్ మండల అధ్యక్షుడు జీడి ఆనందం, కొయ్యడ భిక్షపతి, సత్యనారాయణ, రాపోలు రాజ్‌కుమార్, తూడి ప్రభాకర్, యాకయ్య, పరుశరాములు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగ కార్మికుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

*జనగామ టౌన్, జూలై 17 ప్రభాతవార్త :* సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని మహిళా ఉద్యోగ, కార్మికుల ఆత్మబంధువని తెలంగాణ ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం(బీఆర్‌టీయు అనుబంధం) భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.బాబాయి అన్నారు. జనగామ జిల్లా మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం తెలంగాణ భవన్‌లో మధ్యాహ్న భోజన వంటకార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు యండి.ఖలీదాబేగం అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబాయి, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు, వంట కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వేముల నర్సింగం హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పేదప్రజల పిల్లలకు మధ్యాహ్న భోజనం వండిపెడుతూ అతి తక్కువగా వెయ్యిరూపాయల గౌరవ వేతనం తీసుకుంటు పనిచేస్తున్న భోజన వంట కార్మికులకు అదనంగా మరో రెండువేలు పెంచి మహిళా ఉద్యోగ, కార్మికులను గౌరవించారని, సీఎం కేసీఆర్ కార్మిక పక్షపాతి అని కొనియాడారు. మహిళ ఉద్యోగ



కార్మికులు ఎల్లవేళలా సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. కార్మికుల కనీస వేతనాలు, ఇతర హక్కులు అడగకుండా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా బీజేపీ ప్రభుత్వం చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కార్మికులు అడిగే హక్కు, ఉద్యోగ భద్రత, కనీస అవసరాలు లేకుండా తీసేసి దేశంలోని బడా పెట్టుబడాదారులకు, బహుళజాతి కంపెనీలకు కార్మికచట్టాలను చుట్టాలుగా మార్చి కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం స్కీముల్లో పనిచేస్తున్న భోజన వంట కార్మికులకు కనీస వేతనాలుపెంచాలని, పథకానికి ఎక్కువ నిధులు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస భోజన కార్మికులకు పదిహేనువేలు పెంచాలని, గుర్తింపు కార్డులుజారీచేయాలన్నారు. స్కీం వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటుసమానంగా వేతనాలుపెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కీం వర్కర్లను సమీకరించి కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రంగమ్మ, సహాయ కార్యదర్శి వి.నాగమ్మ, ఏదునూరి రజిత, కె.రజిత, గాదె రజిత, నసియాబేగం, చిలువేరు రాజేశ్వరి, భూలక్ష్మీ, భాగ్యమ్మ, వరలక్ష్మీ, అబ్బాస్, కృష్ణమ్మ, ఎలేంద్ర, లక్ష్మీ, రేణుక, అనిత, లలిత, హేమలత పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## జీపీ కార్మికుల భిక్షాటన

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 17 ప్రభాతవార్త :*



తమ సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా కార్మికుల జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు గూడూరు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేసి వారికి 19వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. అదేవిధంగా జీపీలో పనిచేసే కారోబార్లను, బిల్‌కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ఈనెల 21వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కొడెపాక శ్రీనివాస్, కందాలోజు రాజు, జగన్నాధం, నాగరాజు, ఎండి.సలీం, చిరంజీవి, కాసాని పెద్దలు, రాంచందర్, రాజు, లాజర్, బోసు రాజు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యర్థి గెలుపుకు యూత్ కాంగ్రెస్ పటిష్టంగా పనిచేయాలి

*పాలకుర్తి, జూలై 17 ప్రభాతవార్త :* పాలకుర్తి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని రెడ్డిగార్డెన్‌లో కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ నియోజకవర్గానికి దయాకర్‌రావు చేసిందేమి లేదని మండలకేంద్రంలో ఒక ఇంటర్ కాలేజీ డిగ్రీ కాలేజీ లేదని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగాల సందీప్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, సురేష్‌నాయక్, మాచర్ల ప్రభాకర్, యాకేష్‌రెడ్డి, ముద్దసాని సురేష్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, కదుదూరి ప్రభాకర్, యాకేష్ అనిల్, సంపత్, మహ్మద్, నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కేటికే ఓసీపీ 02 పరిశీలించిన అధికారులు

**భూపాలపల్లి, జూలై17, (ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఉపరితల గనిని ఎస్‌ఓటు డైరెక్టర్ డి లలిత్‌కుమార్ సోమవారం పరిశీలించారు. గనిలో చేరిన నీరు, ఓబి తొలగింపు గురించి చర్చించారు. కేటికే ఓసీపీ 02లో రోజు వారి ఉత్పత్తి 1000 టన్నులు చేయాలని సూచించారు. అనంతరం జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగిందని ఇంచార్జీ అధికార ప్రతినిధి రాజు తెలిపారు. కాగా ఆయన వెంట ఎస్‌ఓటుజిఎం వెంకటయ్య, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, గని మేనేజర్ రామక్రిష్ణ ఉన్నారు. బిక్షమయ్య, సేఫ్టీ ఆఫీసర్ నజీర్, సర్వే అధికారి



## జిల్లా ఎక్సైజ్ శాఖకు సొంత భవనం ఏర్పాటు చేయాలి

**భూపాలపల్లి, జూలై17, (ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఎక్సైజ్ శాఖకు సొంత భవనం ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జీ నాగుల అరవింద్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయటం జరిగిందని, కాని పలు శాఖలకు స్వంత భవనాలను నిర్మించలేదన్నారు. గత కొంత కాలంగా ఎక్సైజ్ శాఖ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుందని అన్నారు. పాలక ప్రభుత్వం స్పందించి సొంత భవనం ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆలయ కమిటీ చైర్మన్‌గా కుమార్‌రెడ్డి

**భూపాలపల్లి, జూలై17, (ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా గడ్డం కుమార్‌రెడ్డిని నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు రెండవ సారి ఆలయ కమిటీ చైర్మన్‌గా గడ్డం కుమార్‌రెడ్డిని నియమించగా ఎక్స్ అఫీషియోగా డింగరి మురళీకృష్ణ, డైరెక్టర్లుగా నాగపురి సమ్మయ్యగౌడ్, గుజురోజు రాజు, దరిపల్లి వెంకటలక్ష్మి, పానుగంటి రమేష్, గజ్జె శ్యాంకుమార్‌లను నియమించారు. తమ నియామకంకు సహకరించిన జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్‌లకు శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీ అధికారికి సన్మానం

**భూపాలపల్లి, జూలై17, (ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న గుండు రాజు డిప్యూటి పర్సనల్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గుండు రాజుకు శాలువా కప్పి సన్మానం చేసి కేటికే 5వ గనిలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచీ కమిటి మెంబర్ ఎండి అబ్దుల్ ఆసిఫ్ పాష, ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, క్లరికల్ జనరల్ సెక్రటరి బోగ రమేష్, ఎండి గౌస్, చంద్రయ్య, కుమారస్వామి, సదయ్య, బండారి రాజయ్య పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో ఎటువంటి నేరాలకు పాల్పడరాదు

**గార్ల, జులై17 (ప్రభాతవార్త:**

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో ఎటువంటి నేరాలకు పాల్పడరాదని ఎస్సై బాణోత్ వెంకన్న హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో నేరాలకు పాల్పడిన వారిని పోలీస్‌స్టేషన్‌కి పిలిపించి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో గతంలో నేరాలకు పాల్పడిన, సస్పెక్ట్‌లో ఉన్న వారికి ఎటువంటి నేరాలకు పాల్పడరాదని సూచించడం జరిగిందన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అనూహ్య స్పందన

### 800 మందికి పరీక్షలు, మందుల పంపిణీ

**భూపాలపల్లి, జూలై17, (ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంలోని కేకేఎంఎస్ ప్రసాద్ ఆసుపత్రిలో ఈనెల సోమవారం చేపట్టిన ఉచిత వైద్య శిబిరంకు అనూహ్య స్పందన లభించింది. ఓ వైపు వర్షం పడుతున్నప్పటికి వందలాది మందికి ఉచిత వైద్య శిబిరంకు హాజరయ్యారు. మెడికేర్ ఆసుపత్రి, కొలంబో మెడికల్ కాలేజి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆర్గనైజర్ కుసుమ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ శిబిరంలో గుండె, ఎముకల, కీళ్లు, మోకాళ్లు, కంటి సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వటం జరిగిందని, అదే విధంగా కంటి పరీక్షలు 150 మందికి నిర్వహించటం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మేఘన, డాక్టర్ రాంభూపాల్‌రావు, డాక్టర్ కార్తీక్, డాక్టర్ తిరుపతిరావు తదితరులు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

## వైద్యరత్న డాక్టర్ రాజ్‌కుమార్‌కు వర్తకుల ఘనసన్మానం

**గార్ల, జులై17 (ప్రభాతవార్త:**

ప్రజాశ్రేయస్సును కాంక్షిస్తు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే కాక వైద్యవృత్తిలో ఉత్తమ సేవలందించినందుకు గాను రాష్ట్రప్రభుత్వం నుండి ఇటీవల వైద్యరత్న అవార్డు అందుకున్నందుకు గాను వర్తకులు ఘనంగా సన్మానించారు. సోమవారం వర్తక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వర్తకులు వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వైద్యరత్న డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. మండల పరిధి ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందిస్తు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాలను పెంచడానికి కృషి చేయాలని వర్తకులు సూచించారు. ప్రజా శ్రేయస్సు కాంక్షిస్తు వైద్యవృత్తిలో ప్రభుత్వం నుండి మరెన్నో మంచిఅవార్డులు పొంది ప్రజల మృదయాల్లో నిలవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు మహేందర్‌జైన్, కార్యదర్శి మహవీర్‌జైన్, సభ్యులు రావుక విమల్‌కుమార్ జైన్, వాబిలిశెట్టి కృష్ణ, పుల్లఖండం శ్రీనివాస్‌గుప్తా, వాబిలిశెట్టి లక్ష్మీనరసింహరావు, అత్తులూరి వెంకన్న, తదితరులున్నారు.



## అనుబంధ సంఘాల సదస్సును విజయవంతం చేయాలి

**జఫర్‌గడ్, జూలై 17 (ప్రభాతవార్త :**



మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్, అన్ని అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తాటికాయల హరికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యాం మాదిగ మాట్లాడుతూ వచ్చే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ పార్టీ మ్యానిఫెస్టోలో వందరోజుల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తానని మాట ఇచ్చి వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నారని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని విజ్ఞప్తిచేశారు. ఒకవేళ వర్షాకాల పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించకుంటే మాదిగల విశ్వరూప రుచి చూడక తప్పదని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 21న జనగామ జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ సంఘాల సన్నాహక సదస్సును విజయవంత చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంల్లో బల్లెపు నరేష్, బండ్ల అనిల్, బొడ్డు జెకార్య, తాటికాయల బాబు, రామస్వామి, బల్లెపు, స్వామి పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి, జూలై 17 (ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టే డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టే డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17నుంచి 31వరకు 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలన్న లక్ష్యంతోనే ఈ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా అందరు నడుచుకోవాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం నేరమన్నారు. అందుకే తాము ఈ మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు. పాలకుర్తిలోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు తీసుకుంటారని, దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, టెన్త్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకుని రావాలని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండలకేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని, దరఖాస్తులు మాత్రం పాలకుర్తిలోనే ఇవ్వాలని ఆయన సూచించారు.

# క్విట్ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

*మహబూబాబాద్, జూలై17, ప్రభాతవార్త*

కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి క్విట్ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య, సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, ఎఐటియుసి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శులు రేషపల్లి నవీన్, బిల్లకంటి సూర్యనారాయణలు పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక సంఘాల జిల్లాసదస్సు ఆకుల రాజు, నర్రశ్రావణ్, ఎస్కె మధార్, భాస్కర్రెడ్డి, కోటేష్ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మోడీ నాయకత్వంలో కార్పోరేట్



అనుకూల బిజెపి ప్రభుత్వం ప్రజాకార్మిక వ్యతిరేక పాలన సాగిస్తుందని, జాతీయ సహజవనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా విదేశి కార్పోరేట్లకు విక్రయిస్తుందని ధ్వజమెత్తారు. డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్యుడి నడ్డివిరిచిందని విమర్శించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకోలేని కార్మిక వర్గం తిరిగి బానిసత్వంలోకి నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21నుండి 14డిమాండ్లతో జరిగే మహపడావ్ విజయవంతం చేయాలని కోరుతూ మండల సదస్సులు నిర్వహించాలని ఆగస్టు 9,10తేదీల్లో మండల, జిల్లా కేంద్రాల్లో జరిగే మహపడావ్ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుంట ఉపేందర్, శ్రీధర్, కుమ్మరికుంట్ల నాగన్న, హెచ్.లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధం ముందు తరానికి ఆదర్శం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై17, ప్రభాతవార్త*

పెరుమాండ్ల జగన్నాధం ముందు తరానికి ఆదర్శప్రాయం అని సిపియం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. సోమవారం పెరుమాండ్ల జగన్నాధం 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అనంతరం సూర్నపు సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడేవాడన్నారు. జగన్నాధం మిలటరీలో ఉద్యోగంలో ఉన్న తరుణంలో ప్రజలపై భూస్వాముల ఆగడాలను చూసి సిపియం పార్టీ పోరాటాలకు ఆకర్షితులై 1957లో పార్టీలో చేరి నిరంతరం పేదల పక్షాన పోరాడాడని అన్నారు. భౌతికంగా జగన్నాధం మరణించినా ఆయన ఆశయాలు మనలో ఉన్నాయని అన్నారు. వారి ఆశయసాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి రాములు, ఆకుల రాజు, కుంట ఉపేందర్, అల్లి శ్రీనివాస్రెడ్డి, రావుల రాజు, యాకయ్య, భాగ్యమ్మ, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, తోట యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల్లారా తస్మాత్ జాగ్రత్త.. మోసపోతే గోసపడ్తం

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

రైతన్నలు కాంగ్రెస్పార్టీ వైఖరిని గమనించాలని వారి మాటలు వింటే మోసపోవడం ఖాయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని రైతువేధికవద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న మాటలను గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో రైతే తగిన బుద్ది చెబుతారని అన్నారు. కాంగ్రెస్ది 3గంటల కరెంటు నినాదం అయితే, బిజెపిది మోటర్లకు మీటర్లు పెడుతామంటుంటే బిఆర్ఎస్ మాత్రం 24గంటల కరెంట్ ఇస్తున్నామని ఇదే నినాదం అన్నారు. రేవంత్ చంద్రబాబు శిష్యుడని అక్కడ మీట నొక్కితే ఇక్కడ మాట కదులుతుందని ఎద్దేవా చేశారు. సిఎం కేసీఆర్ నిరంతరం రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ వారి మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రాబోయే ఎన్నికల్లో రైతన్నలే తమను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి ప్రియాంక, వైస్చైర్మన్ ఎండి.ఫరీద్, మండలపార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్



నాయిని రంజిత్, ఎఎంసి వైస్చైర్మన్ గుండా రాజశేఖర్, సుదగాని మురళి, లూనావత్ అశోక్, యాళ్ల మురళీధర్రెడ్డి, చిట్యాల జనార్ధన్, నర్సింగ్ వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులంతా మోసగాళ్లే: బెల్లయ్య

*మహబూబాబాద్, జూలై17, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహా నాయకులంతా మోసగాళ్లే అని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్యనాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గణపురపు అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతువేధికల్లో ఏ రోజైనా రైతు సమస్యపై సభలు ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు రూ.లక్ష రుణమాఫీ చేస్తానని ఇంతవరకు ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. 8వేల కోట్ల రూపాయలు విద్యుత్ మీద తీసుకోవడం లేదా అని సిఎంను ప్రశ్నించారు. 500 నుండి 1000 మెగావాట్ల విద్యుత్ మాత్రమే రైతులకు అందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 24గంటల ఉచిత కరెంట్ అందిస్తామన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, దళితముఖ్య మంత్రిని చేస్తానని, గిరిజన బంధు ఇస్తానని, నిరుద్యోగభృతి ఇస్తానని, నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తానని చెప్పి



అధికారంలో రాగానే ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్నాయక్, బానోత్ ప్రసాద్, తోట వెంకన్న, ముల్లంగి ప్రతాప్రెడ్డి, సత్యమనోరమ్మ, వీరేందర్, యుగేందర్, శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# యాదవులందరు కలసికట్టుగా పనిచేయాలి

*మహబూబాబాద్, జూలై17, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని యాదవులంతా కలసికట్టుగా పనిచేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని యాదవసంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలో కౌన్సిలర్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎడ్లవేణుయాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు చల్ల గోవర్ధన్యాదవ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..



రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీల యాదవులు, యాదవ ఉపకులాలకు 22ఎమ్మెల్యే, 7ఎమ్మెల్సీ, 5ఎంపి సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జన గణన ఆధారంగా కులగణన చేపట్టాలన్నారు. యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్లో యాదవులకు 18శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దుచేయాలని, యాదవులు, యాదవ ఉపకులాలకు ఎస్.ఎన్.టి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట కార్పోరేటర్ జక్కుల రవీందర్యాదవ్, జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజుయాదవ్, ఎడ్ల రమేష్యాదవ్, కేసముద్రం సర్పంచ్ బట్టు శ్రీనుయాదవ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

### దివ్యాంగులకు 6వేల పెన్షన్ మంజూరు చేయాలి



*మరిపెడ, జూలై17, ప్రభాతవార్త*

అర్హులైన దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ మంజూరు చేయాలని దివ్యాంగ మండల అధ్యక్షుడు బానోత్ శివ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారంసంఘం సమావేశంలో మాట్లాడుతూ.. దివ్యాంగులకు డబుల్బెడ్రూంలు మంజూరు చేయాలని, జీవనోపాధి కోసం బ్యాంకుల ద్వారా జీరో వడ్డీతో రుణాలు ఇప్పించాలన్నారు. ప్రతి వికలాంగునికి అంత్యో దయ కార్డు మంజూరు చేయాలన్నారు. డిగ్రీ అర్హత గల వారం దరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాం గులు బోడ ధర్మ, రవికుమార్, లాలు, బిక్షం, నాగన్న, బాలు, చిట్టి, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిపక్షాల తీరు మార్చుకోవాలి



*మరిపెడ, జూలై17, ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపిలు వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని విరారం శివారు దంటకుంటతండాలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే రోల్మోడల్గా తయారుచేశారన్నారు. రైతులను నడ్డివిరిచే ప్రయత్నం కాంగ్రెస్పార్టీ రేవంత్రెడ్డి చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్పార్టీ మూడుగంటల విద్యుత్ సరిపోతుందని చెప్పడం, బిజెపి మోటార్లకు మీటర్లు పెడుతామని చెప్పడం రైతుల నోట్లో మట్టికొట్టడమే అన్నారు. కాంగ్రెస్హాయంలో రైతులకు ఎరువులు విత్తనాలు దొరుకక, విద్యుత్సరిగా లేక, గిట్టుబాట ధర రాక తీవ్ర ఇబ్బందులు పడేవరని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతాంగానికి మహర్ధశ పట్టిందన్నారు. ఈ సమావేశంలో సాగర్, శశి, విజయ్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కంబాలపల్లి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా విజయ



*మహబూబాబాద్ రూరల్, జూలై17, ప్రభాతవార్త*

మండలంలోని కంబాలపల్లి గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా దండి విజయ ఎన్నికైంది. ఈ సందర్భంగా సోమవారం మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునితరావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షురాలు బాతుక స్వర్ణలత ఆధ్వర్యంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ.. కాంగ్రెస్పార్టీ బలోపెతం కోసం, మహిళల సమస్యల కోసం ఉద్యమించాలన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దండి విజయ మాట్లాడుతూ.. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు చీరిక ఉపేందర్రెడ్డి, మాజీఎంపిటిసి బెల్లంకొండ శ్రీనివాస్, నీలం క్రిష్ణయ్య, కొల్లు వెంకట్రెడ్డి, ఎన్ఎస్యుఐ పట్టణ నాయకులు మహేష్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జగన్నాథం సేవలు మరువలేనివి

నెల్లికుదురు, జూలై 17, ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మండలంలోని నైనాల గ్రామానికి చెందిన కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం సేవలు మరువలేనివని నాయకులు పెరుమాండ్ల పుల్లయ్య అన్నారు. సోమవారం నైనాల గ్రామంలోని కామ్రేడ్ జగన్నాథం స్థూపం వద్ద 43వ వర్ధంతిని పురస్కరించుకుని పలువురు కామ్రేడ్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.

**తొర్రూరు రూరల్ :** ప్రజాసమస్య పరిష్కారం కోసం తన తుదిశ్వాస వరకు పోరాడిన పెరుమాండ్ల జగన్నాథం ఆశయాలను కొనసాగించాలని తొర్రూరు, నెల్లికుదురు కార్యదర్శులు ఎండి యాకుబ్, తిలక్‌బాబులు అన్నారు. సోమవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో జగన్నాథం 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం సాయిమల్లు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ..



మిలటరీ ఉద్యోగంలో ఉన్న సమయంలో ప్రజల కష్టాలను చూసి తట్టుకోలేక సిపియం పార్టీలో చేరి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. వరంగల్‌లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేసి గీతకార్మికులు ఎదుర్కొంటున్న రాజు వ్యవస్థను రద్దుచేసి సొసైటీలు ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. అదేవిధంగా భూమిలేని నిరుపేదలకు భూమి ఇప్పించాడన్నారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్జి రామ్మూర్తి, సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, శంకర్, సాంబయ్య, దర్గయ్య, స్వామి, వెంకటరెడ్డి, రవి, యాకన్న, స్వాములు, రాజు, శ్రీను, సారయ్య, సాయిలు, సత్యం, జగన్నాథం కుమారులు మధుబాబు, లక్ష్మీ, లెనిన్, కుతురు పుష్పలత తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

**డాక్టర్ మురళీ నాయక్**

నెల్లికుదురు, జూలై 17, ప్రభాతవార్త



నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళల తాము అండగా ఉంటానని డాక్టర్ మురళీనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని జామతండా, నల్లగుట్ట తండాలలో మహబూబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళీనాయక్ గడప,గడపకు పర్యటించి తండావాసుల కష్టసుఖాలను వింటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా తండావాసులతో డాక్టర్ మురళీనాయక్ మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో రాబోవు ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షల ఇచ్చి పేదవారి సొంతింటి కలనెరవేర్చనుందన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీని ఏకకాలంలో రుణమాఫీ చేయడం, నాణ్యమైన 24గంటల నిరంతర విద్యుత్ సరఫరా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వంటి అనేక సంక్షేమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకరానుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా బలుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని, ఈ క్రమంలో తాను ఎల్లవేళలకు ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి, కాచికల్ గ్రామపార్టీ అధ్యక్షులు ఇట్టి దేవేందర్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు బాస్కర్‌నాయక్, గంగిడి ఎల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోగుల అశోక్, గ్రామశాఖల అధ్యక్షులు రత్తిరాం తండ సురేష్, జామతండ బిక్షపతి యువనాయకులు శ్రీనివాస్, సుధాకర్, ఉపేందర్, రాజు, శివ, బాసు, శ్రీకాంత్, ముకేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇనుగుర్తి, జూలై 17, ప్రభాతవార్త



జిపి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మండల కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరి బాబురావు, బైరు శ్రీనివాస్‌లు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... ప్రతి గ్రామం, తండా, పట్టణంలలో ఎక్కడైన పంచాయతీ కార్మికులు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటంతోనే నేడు తెలంగాణ ప్రభుత్వానికి స్వచ్ఛభారత్ అవార్డులు రావడం జరిగిందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటున్నాయంటే జిపి కార్మికుల కృషి ఉందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలను రోగాల బారిన పడకుండా పనులు నిర్వర్తిస్తున్న జిపి కార్మికుల డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

## గొప్ప వ్యక్తుల నుండి స్ఫూర్తిని పొందాలి

తొర్రూరు రూరల్, జూలై17, ప్రభాతవార్త



మరణం తుది చరణం కాదని కాలం చేసిన గొప్ప వ్యక్తుల నుండి స్ఫూర్తిని పొందాలని కాంగ్రెస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, భట్రాజు సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతికంఠం దేవేందర్‌రాజులు అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శి బూర రమేష్ తండ్రి బూర సారయ్య ఇటీవల మరణించగా సోమవారం వారి స్వగ్రామమైన శయంపేట మండలం పత్తిపాక గ్రామంలో వారిని కలసి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు లకావత్ యాదగిరినాయక్, పల్లె మహేష్, జిలుకర రాజు తదితరులు ఉన్నారు.

## సిమెంటు కరెంట్ స్తంభం ఏర్పాటు

గార్ల, జూలై17 ప్రభాతవార్త:

మండల పరిధి గోపాలపురం గ్రామంలో ఇనుప స్తంభాను తొలగించి సిమెంటు స్తంభం ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ ఏఈ మహేందర్‌బాబు తెలిపారు. సోమవారం మండల పరిధి గోపాలపురం గ్రామంలో సిబ్బందితో నూతన సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వర్షాకాలం సమీపించడంతో భవిష్యత్‌లో ఇనుప స్తంభం ద్వారా కరెంట్ ప్రసరించి ప్రమాదం చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో ఇనుపస్తంభంతో కరెంట్ షాక్ వస్తుందని భయాందోళన చెందకుండా సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయడాన్ని గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేసి ఏఈకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కురవి, జూలై17, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని నల్లెల, సూర్యతండా, పిల్లిగుంట్లతండా, కొత్తూరు.జి, దాటియతండా, బంచరాయితండాలలో పర్యటించారు. ఈ సందర్భంగా 30లక్షలతో సీసీరోడ్లు, రూ.40లక్షలతో మన ఊరు-మనబడి కార్యక్రమ పనులు, 100 ఇళ్లు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు వెచ్చించారని అభివృద్ధి చేశారన్నారు. సిఎం కేసీఆర్ ప్రభుత్వం పల్లెలన్ని సుభిక్షంగా పచ్చగా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ హయంలో నిత్యం కరెంట్‌కోతతో చీకట్లో బ్రతికేవారని గుర్తుచేశారు. డోర్నకల్‌లో పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, పిచ్చిరెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తోట లాలయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మండల నూతనకమిటి ఏకగ్రీవం

గార్ల, జూలై17 ప్రభాతవార్త:





స్థాని కంగా ఏఐవైఎఫ్ మండల మహా సభ సందర్భంగా మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని, మండల అధ్యక్షులుగా శోభనబోయిన శివ, కార్యదర్శిగా ఇరుగు వెంకటేష్‌,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం తెలిపింది. వీరితో పాటు కమిటి సభ్యులుగా బాణోత్ వెంకటేష్, ఉపేందర్‌రెడ్డి, లాలూప్రసాద్, దొడ్ల రాంబాబు, బోడ మోహన్, డబ్బా వేణు, ముంగిసాయి,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్రంలో యువజన హక్కుల సాధనకై భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు నూతన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. రాష్ట్రవిభజన హక్కులైన బయ్యారం ఉక్కుపరిశ్రమ, కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నెల్లికుదురు, జూలై 17, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేని యెడల రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని ఆల్‌ఇండియా ఆదివాసి గిరిజన సంఘం ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు డాక్టర్ బెల్లయ్యనాయక్ పంచాయతీ కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపి భరోసా కల్పించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులు చేస్తు దీక్ష 12వ రోజుకు చేరుకోగా, ఈ దీక్షకు సంఘీభావం ప్రకటించి మీ న్యాయమైన డిమాండ్లను వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరిస్తుందని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు గుగులోతు వీరన్ననాయక్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమం కోరేది బీఆర్ఎస్ పార్టీయే

**గూడూరు, జూలై 17, ప్రభాతవార్త**

రాష్ట్రంలో రైతు సంక్షేమం కోరుకునే పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గూడూరు శివారు వడ్డెరిగూడెం రైతువేదిక భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయరంగ అభివృద్ధి, రైతు సంక్షేమం పట్ల సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నదని, నాణ్యమైన విద్యుత్తు, సాగునీటి సౌకర్యాలు కల్పించడంతో పాటు రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తున్న తమ ప్రభుత్వ పాలనలో రైతులు ప్రశాంతంగా ఉన్నారని, దీనిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలకు పాల్పడుతున్నారన్నారు. ఒకప్పుడు వ్యవసాయం దండగ అన్న పరిస్థితి నుండి నేడు వ్యవసాయం పండుగ అనే స్థాయికి తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. ఒకప్పుడు ఎప్పుడు పోతుందో తెలియని కరెంటుతో, లోవోల్టేజి సమస్యలతో రైతులు కొట్టుమిట్టాడిన పరిస్థితి నుండి తమ ప్రభుత్వం కాపాడిందని, 24 గంటల ఉచిత



విదు య్‌త్ ఇస్తూ రైతుకు కరెంటు కష్టాలు లేకుండా చేస్తే 24 గంటల కరెంట్ దండగ అని కాంగ్రెస్ నాయకులు అనడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి వైఖరిని ప్రతి ఒక 2రు నిరసించాలన్నారు. కెసిఆర్ పాలనలో ప్రతి కుటుంబం నేడు ఎదో ఒక ప్రభుత్వ సంక్షేమ పథకంతో లబ్ది పొంది ఉందన్నారు. బిఆర్ఎస్ అంటేనే రైతు ప్రభుత్వమని రైతులు తెలుసుకోవాలని మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో…మూడు పంటలకు నీరందించే కెసిఆర్ ప్రభుత్వం కావాలో తేల్చుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలంటే రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి రావాలని, ఇందుకొరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని శంకర్‌నాయక్ కోరారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, వేణుగోపాల్‌రెడ్డి, కిషన్, రహీం, కటార్‌సింగ్, శోభన్‌రెడ్డి, రామన్ననాయక్‌లతో పాటు పలువురు ఆ పార్టీ గ్రామశాఖల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, రైతు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చిన ఆటో కార్మికులు



**గూడూరు, జూలై 17, ప్రభాతవార్త**

గోతుల మయమైన రోడ్డు నిత్య ప్రయాణాలకు ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో ఆ మార్గంలో తిరిగే ఆటో డ్రైవర్లే గుంతలను పూడ్చిన సంఘటన సోమవారం మండలంలోని దామరవంచ ప్రాంతంలో జరిగింది. గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై దామంవంచ క్రాస్ రోడ్డు నుండి దామరవంచ గ్రామం వరకు ఉన్న బిటి రోడ్డు శిథిల దశకు చేరి గుంతలమయంగా మారింది. ఎప్పుడో ఇరవైయ్యేళ్ల క్రితం నిర్మించిన ఈ రహదారి ప్రజాప్రతినిధులు, అధికారుల పట్టింపు లేని ధోరణి కారణంగా రెన్యువల్ పనులకు నోచుకోక ఈ పరిస్థితికి చేరింది. రోడ్డు పొడవునా పడిన గుంతలు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా తాయారయ్యాయి. దామరవంచ వాసులు మండల కేంద్రానికి చేరుకోవాలన్నా, జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు జాతీయ రహదారిపై బస్సు ఎక్కాలన్నా ఈ రోడ్డు మీదుగానే వెళ్లాలి. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులంతా తమ ప్రయాణాలకు ఆటోలనే ఆశ్రయిస్తారు. గుంతలమయమైన రోడ్డును మరమ్మతులు చేసే దిశగా ఎవరు చర్యలు చేపట్టకపోవడంతో ఆటో కార్మికులే సోమవారం స్వయంగా శ్రమదానంతో రోడ్డుపై గుంతలను మొరంతో చదను చేసారు. ఈ సందర్భంగా ఓ ఆటో యజమాని యాకుబ్‌పాషా మాట్లాడుతూ శిథిలదశకు చేరిన తమ గ్రామ బిటి రోడ్డు గురించి ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఆటో యజమానులందరం కలిసి మొరం తెప్పించి గుంతలు పూడ్చడం జరిగిందని, కనీసం దీనితోనన్నా అధికారులు స్పందిస్తే బాగుంటుందని అన్నారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, రఫీ, శ్రీకాంత్, సుధాకర్, ప్రశాంత్, యాకుబ్, జలీల్, మల్లేష్ పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**కేసముద్రం, జూలై 17, ప్రభాతవార్త**



తమ డిమాండ్ల పరిష్కారం కొరకు పంచాయతి కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ మద్దతు ఉంటుందని, డిమాండ్లు పరిష్కరించే వరకు పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. కేసముద్రంలో పంచాయితి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మెకు తమ సంఘీభావం ప్రకటించిన మురళీనాయక్ మాట్లాడుతూ పంచాయతి కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, తమ న్యాయమైన కోర్కెలు పరిశీలించాలని సమ్మెకు దిగినా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కరోనా కాలంలో పంచాయతి కార్మికలు అందించిన సేవలు మరవలేనివన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పని చేసారన్నారు. కోవిడ్ సోకి మృతి చెందిన వారిని వారి కుటుంబ సభ్యులు ముట్టుకోకున్నా పంచాయతి కార్మికులే అంత్యక్రియలు నిర్వహించిన సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే పంచాయతి కారి ్మకుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతి కార్మికులకు రూ.5వేల ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, అయూబ్‌ఖాన్, సత్యానందం, గంధసిరి శ్రావణ్, యాకుబ్, బీరయ్య, మహేందర్, సంపత్, శ్రీనివాస్, సురేందర్, నేతాజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మురళీనాయక్ పరామర్శించి ఆర్థికసాయమందించారు.

## ప్రవర్తన మార్చుకోకుంటే చట్ట పరంగా చర్యలు



**గూడూరు, జూలై 17, ప్రభాతవార్త**

గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, సస్పెక్టెడ్ షీటర్లుగా నమోదై ఉన ్న వారు సత్ప్రవర్తనతో వ్యవహరించాలని లేకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని గూడూరు ఎస్‌ఐ రాణాప్రతాప్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం రౌడీ, సస్పెక్ట్ షీటర్లుగా నమోదై ఉన్న పలువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అక్రమ వ్యాపారాలకు, గొడవలకు దూరంగా ఉండాలని, ఇలాంటి వ్యవహారల్లో వేటిల్లో తల దూర్చినా మళ్లీ చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు. కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు.




## పంచాయతి కార్మికులపై నిర్లక్ష్యం తగదు



**గూడూరు, జూలై 17, ప్రభాతవార్త**

పంచాయతి కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని, సమ్మె చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి బానోతు భాస్కర్, గుండెంగ సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్‌లు కోరారు. గూడూరులో పంచాయతి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరుకోగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన భాస్కర్, రవిసింగ్‌రాథోడ్‌లు సమ్మెకు తమ పూర్తి మద్దతు, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతి కార్మికులు సమ్మెబాట పట్టడంతో పల్లెలన్నీ పారిశుద్యానికి దూరమవుతున్నాయన్నారు. పంచాయతి కార్మికులు కొనసాగిస్తున్న సమ్మెను పట్టించుకోకుండా ప్రభుత్వం వారిని మనోవేదనకు గురి చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలోని పలు పంచాయతీలు కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందడం వెనక పంచాయతి కార్మికుల శ్రమ దాగి ఉన్నదని, కనీసం ఈ విధంగానైనా ప్రభుత్వానికి పంచాయతి కారి ్మకులు గుర్తుకు రాకపోవడం భాధాకరమని అన్నారు. వెంటనే వారి డిమాండ్లను పరిశీలించి పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. సమ్మె శిబిరంలో పంచాయతి ఉద్యోగులు, కార్మికుల జెఎసి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## రైతు వేదికను పార్టీ వేదికగా మార్చారు



**గూడూరు, జూలై 17, ప్రభాతవార్త**

రైతు వేదికలను పార్టీ వేదికలుగా మారుస్తూ బిఆర్ఎస్ వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆరోపించారు. గూడూరులో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం రైతు సదస్సు పేరుతో స్థానిక రైతువేదిక భవనంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆ మీటింగ్‌లో టిపిసిసి అధ ్యక్షుడు రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్‌పార్టీని విమర్శించిన ఎమ్మెల్యే ఉచిత కరెంట్ అమలు చేసిందే కాంగ్రెస్ పార్టీ అన్న విశయం విస్మరించారన్నారు. రేవంత్‌రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు తగదన్నారు. 24 గంటల విద్యుత్ రైతులకు ఏ విధంగా అమలవుతుందో సబ్‌స్టేషన్ల వద్ద రికార్డులు చూస్తూ తెలుస్తుందని, బిఆర్ఎస్ నాయకులు అక్కడికొచ్చి మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఎన్ని విధాల ప్రయత్నించినా వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది తమ పార్టీయేనని రమేష్‌నాయక్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి, యాకుబ్‌పాషా, శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రసూల్, కన్నెబోయిన వెంకన్న, మండల మల్లేష్, ఎలమందల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులను తనిఖీ చేసిన సెంట్రల్ విజిలెన్స్ కమిటీ



**నర్సంపేట, జులై 17, ప్రభాతవార్త**
నర్సంపేట మండలంలోని రేషన్ షాపులను, స్టాకు పాయింట్లను సెంట్రల్ విజిలెన్స్ కమిటీ సభ్యులు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిత్యవసర వస్తువుల సరఫరాపై గురించి, ఇంకా కావాల్సినటువంటి వస్తువుల గురించి పూర్తిగా కబ్జాదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్క రేషన్ షాపులో 10 నుండి 15 మంది కార్డుదారులు పంపిణీ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాపులలో కావాల్సిన మరిన్ని నిత్యవసర వస్తువులపై పూర్తి స్థాయిలో సలహాలు సూచనలు కోరారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లకు ఇస్తున్నటువంటి 80 రూపాయల కమీషన్ ఏ మాత్రం సరిపోవడం లేదని దానిని కనీసం 30వేలను అందించాలని, తరుగుదలను తగ్గించడం కొరకు రెండు శాతం అదనపు కోట ఇవ్వాలని, ప్రజల కోరుతున్నట్లుగా రేషన్ షాపుల ద్వారా మరిన్ని నిత్యవసరాలు అందించి, సన్న బియ్యం పంపిణీ చేయాలని జిల్లా అధ్యక్షులు దారావత్ మోహన్‌నాయక్, కేంద్ర కమిటీ సబ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డీటీసీఎస్‌లు వినోద్, కిరణ్, నర్సంపేట మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు అనంతుల రాజకలంరాంనారాయణ, రేషన్ డీలర్లు మంకయ్య, రమేష్, సంతోష్, తిరుమల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎండి



**ప్రభాతవార్త- హన్మకొండ:**
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు నేడు సోమవారం రోజున సతీసమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీఎండిని ఆలయ లాంఛనాలతో ఆహ్వానం పలికారు. తనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శేషు, ఈవో శేషు భారతి, సీఎండీ అన్నమనేని అర్చకులు శేషు, ఈవో శేషుభారతి, సీఎండి. అన్నమనేని గోపాల్‌రావు, సతీమణి అన్నమనేని లక్ష్మిచే ప్రత్యేక పూజల నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షాలు అందరికి ఉండాలని మనస్ఫూర్తిగా సీఎండీ కోరారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. సీఎండి వెంట హన్మకొండ టౌన్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ మల్లికార్జున్, అసిస్టెంట్ ఇంజనీర్ మధులిక, సిబ్బంది ఉన్నారు.

# రైతును రాజుగా మార్చిన ఘనత సీఎం కేసిఆర్‌దే

## విద్యుత్‌పై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

## రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను చైతన్యపరుస్తాం

## కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు బొందపెడుతారు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త- హన్మకొండ:**
దేశంలోనే సీఎం కేసిఆర్ పాలనలో రైతును రాజుగా మలిచి తెలంగాణ భూములను సస్యశామలం చేసి రైతుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సీఎం కేసిఆర్‌దే అని విద్యుత్‌పై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం హన్మకొండ ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌లతో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలో రైతులకు సరిపోను విద్యుత్ లేక అన్నదాతలు అరిగోస పడ్డారని కాంగ్రెస్ పాలనలో అసెంబ్లీ సమావేశాల ముందు ప్రతి రోజు అప్పుడు ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నాడు ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీలో ఉన్న నేటి పీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి విద్యుత్ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారని మంత్రి ఎర్రబెల్లి గుర్తు చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా సీఎం కేసిఆర్ ముందు చూపుగా కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులను నిర్మించడమే కాకుండా రైతుకు 24గంటల ఉచిత విద్యుత్ అందించడం వలన నాడు ఎకరాకు లక్ష ఉన్న రైతుల భూములు ఏ గ్రామంలో చూసిన 50లక్షలకు పైగా ధర పలుకుతున్నాయని నాడు కాంగ్రెస్ పాలనలో ఒక్క పంట కూడా పండక పోగా నేడు కేసిఆర్ పాలనలో రైతులు మూడు పంటలు పండిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అంతేగాకుండా రైతులకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరాకు పదివేల రూపాయలను అందిస్తూ రైతు చనిపోతే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల భీమాను అందిస్తూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను తెలంగాణ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఒక విద్యుత్‌పైనే సంవత్సరానికి 12వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని రైతుబందు కింద 72వేల కోట్ల రూపాయలను తెలంగాణ రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిందని రైతులు వాడుతున్న 5 హెచ్‌పి, 10 హెచ్‌పి వ్యవసాయ పంపుసెట్లకు సంవత్సరానికి లక్ష రూపాయల పైచిలుకు ఖర్చు అవుతుందని ఇట్టి విద్యుత్ బిల్లులను విద్యుత్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని దయాకర్‌రావు వివరించారు. దేశంలోనే రైతును రాజుగా చేసిన ఘనత సీఎం కేసిఆర్‌ది అని అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ నేతలు, విద్యుత్‌పై ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని రైతులకు మూడు గంటలు విద్యుత్ చాలన్న రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతంగానిక బహిరంగంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బిజెపి పాలిత ప్రాంతాల్లో తెలంగాణలో రైతులకు ఇస్తున్న రైతుబందు, రైతుబీమా, ఉచిత విద్యుత్, పంటల కొనుగోళ్ల మాదిరిగా అక్కడి రైతాంగానికి సీఎం కేసిఆర్ లాగా చేసి చూపించాలని మంత్రి ఎర్రబెల్లి సవాళు విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు పెరిగి తెలంగాణ సస్యశ్యామలం అవుతుంటే కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ తెలంగాణలో ప్రతి సారి సభలు పెట్టినప్పుడు అబద్దపు మాటాలు చెబుతున్నారని అసలు కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం ఖర్చు 80వేల రూపాయల కోట్లు అయితే లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ అర్ధరహితంగా మాట్లాడుతున్నారని మంత్రి ఎర్రబెల్లి రాహుల్‌వాఖ్యలను తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాభోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తారని రైతులను దగా చేసిన కాంగ్రెస్‌ను రాభోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బొందపెట్టడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పక్షాన వారం రోజుల పాటు విద్యుత్‌పై అసత్యపు ప్రకటణలు చేస్తున్న కాంగ్రెస్ కల్లెబొల్లి మాటలను ప్రజలు తిప్పికొట్టేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో రైతులందరిని ఏకంచేసి సమావేశ పరిచి చైతన్యవంతులను చేస్తామని ఇప్పటికే రైతులు గ్రామ రైతు సేవాసమితి కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో విద్యుత్‌పై పలు తీర్మాణాలు చేసి పంపించారని దయాకర్‌రావు వివరించారు. ప్రజలపై కాని, రైతులపై కాని అవగాహన లేని అర్ధరహిత కల్లెబొల్లిమాటలతో కాంగ్రెస్ నేతలు కారుకూతలు కూస్తున్నారని రైతులను పక్కదోవ పట్టించడానికి అబద్దపు మాటలు మాట్లాడుతున్నారని ప్రజలు కాంగ్రెస్ నేతల మాటలను తిప్పికొడుతారని తెలంగాణ రాష్ట్రంలోని రైతులంతా కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారని దయాకర్‌రావు అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం దండుగ అని భావించిన రైతులు నేడు సీఎం కేసిఆర్ పరిపాలనలో వ్యవసాయాన్ని పండుగగా భావిస్తున్నారని దయాకర్‌రావు అన్నారు. తెలంగాణలోని పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మరోసారి రాభోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించడాన్ని తెలంగాణలోని కాంగ్రెస్, బిజెపిలు ఓర్వలేక తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.



# దర్జాగా ఊర చెరువు కబ్జా..

## నిద్రావస్థలో అధికారులు



**మల్హార్‌రావు, జులై 17, ప్రభాతవార్త**
మండలంలోని చెరువులు కబ్జాకోరల్లో చిక్కుకొని కనుమరుగవుతున్నాయి. కబ్జాదారులు చెరువులను చెరబట్టుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిద్రావస్థ వీడడం లేదు. ఓవైపు ప్రభుత్వం చెరువులను అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి మిషన్ కాకతీయలాంటి పథకాలు అమలు చేస్తోంటే మండలంలోని రుద్రారం ఊరచెరువు మాత్రం కబ్జాకోరల్లో చిక్కుకుని కనుమరుగు కానుంది. ఐన ఇవేవి అధికారులకు మాత్రం పట్టడం లేదు. దీంతో అక్రమార్కులు యధేచ్ఛగా దర్జాగా చెరువు శిఖం భూములను కథం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జాకు గురైన చెరువులను కాఆపడాలని ఆయకట్టు కింద ఉన్న రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

**ఐనవోలు, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో మాససంక్రమణ సందర్భంగా అర్చకులు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, శ్రీగొల్లకేతమ్మ, బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జునస్వామి కళ్యాణం జరిపి ఒగ్గుపూజరులచే పెద్దపట్నం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి దంపతులు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్‌జోషి, మాజీ ఆలయ చైర్మన్ మునిగాల సమ్మయ్య, ధర్మకర్తలు మందపురి రాజబాబు, మాడిశెట్టి లక్ష్మణ్, బొల్లెపల్లి వెంకటేశ్వర్లు, ఆబర్ల సాయిలు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

**నడికూడ, ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరసనకు మద్దతుగా నడికూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజక వర్గం ఇంచార్జ ఇనుగాల వెంకట్రామి రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిరాదరణకు గురవుతున్నారని, అందులో అత్యధికంగా బడుగు బలహీన వర్గాల వారే ఉన్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట వ్యాప్తంగా సుమారుగా 50 వేల మందికి పైగా పంచాయతీ సిబ్బంది ఉన్నారని ప్రభుత్వం తెచ్చిన జీవో నంబర్ 51ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. వారికి కనీస వేతనం 20 వేలు చెల్లించాలన్నారు. పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిపి సిబ్బంది నాయకులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మలహాల్‌రావు, మండల మహిళా అధ్యక్షురాలు బోగం కమల, నడికూడ గ్రామ కమిటి అద్యక్షుడు తాళ్ళ నవీన్, మండల బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఈర్ల చిన్ని, అప్పం కుమార్ మరియు నాయకులు వేణు, రాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

